# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 01, మార్చి 2025 | 16 పేజీలు




## రమణీయం... శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం



**బీబీనగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ముత్యాల తలంబ్రాలు. మంగళ వాయిద్యాలు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు. విశేషాలంకరణలు. గోవింద నామస్మరణలు. భక్తజన జయ జయ ధ్వానాల మధ్య పద్మావతి అలిమేళ్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి

2వ పేజీలో..

## రైతు వేదికల బలోపేతంపై.. ఫోకస్

### సాంకేతిక విజ్ఞానం పెంచేందుకు చర్యలు

**ప్రతిపాదనలు స్వీకరణ దెబ్బతిన్న రైతు వేదికల మరమ్మతులు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 314 రైతు వేదికలు**

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో క్లస్టర్ గ్రామాల్లో రైతు వేదికలను నిర్మించింది. వ్యవసాయ శాఖ అధికారులు క్లస్టర్ గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటి కప్పుడు తగిన సూచనలు సలహాలు ఇచ్చేందుకు గాను ప్రభుత్వము రైతు వేదికల నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు వేదికలో ఉండి విధులను నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు మండల కేంద్రానికి వచ్చే రైతులు ప్రస్తుతం క్లస్టర్ గ్రామాల్లో ఉన్న రైతు వేదికల వద్దకు వెళ్లి వ్యవసాయ శాఖ అధికారులను కలిసి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము రైతు వేదికలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు, అధిక దిగుబడి సాధనకు తీసుకోవాల్సిన చర్యలను సూచించేందుకు రైతుల సంక్షేమం నిమిత్తం రైతు వేదికలను క్లస్టర్ గ్రామాల్లో నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతు వేదికలను బలోపేతం చేసేందుకు వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ఆయా క్లస్టర్ గ్రామాల్లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల నుండి నివేదికలను తెప్పించుకొని ఉన్నత అధికారులకు పంపారు.




దెబ్బతిన్న రైతు వేదికలను మరమ్మతులు జరిపించేందుకు కూడా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రైతు వేదికల పరిస్థితులను పరిశీలించి నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 314 రైతు వేదికలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 82 నల్లగొండ జిల్లాలో 140 యాదాద్రి

2 లో..

## ఇంటర్ పరీక్షలకు.. ఏర్పాట్లు పూర్తి



**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 28**

ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, కమిషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ విషయమై చేసిన ఏర్పాట్ల పై ప్రభుత్వ ప్రధాన

2 లో..





## తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవాలి

2 లో..

**కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** కోదాడ డివిజన్లో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకిత భావంతో పనిచేయాలని, నీటి సరఫరా కోరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డివిజన్లో మంచినీటి సరఫరా పరిస్థితిపై ఎంపీడీవోలు ,ఎంపీఓవోలు, మున్సిపల్ కమిషనర్, రూరల్ వాటర్ సప్లై విభాగం ఈఈ, డిఇ లు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత శాఖల అధికారులతో

**ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందాలి**

**రానున్న వేసవికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి**

**అన్ని గ్రామ పంచాయతీ బోర్వెల్స్ వద్ద రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవాలి**

# రైతు వేదికల బలోపేతంపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

భువనగిరి జిల్లాలో 92 రైతు వేదికలు ఉన్నాయి. ఒక్కొక్క రైతు వేదికను గత ప్రభుత్వము 22 లక్షలు రూపాయలు వెచ్చించి నిర్మించిన సంగతి తెలిసిందే.2, 046 చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద హాలు రెండు గదులు ఉండేలా 69.08 కోట్లు ఖర్చు చేసి ఈ రైతు వేదికలను నిర్మించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ చొప్పున 314 రైతు వేదికలు ఉన్నాయి. గ్రామాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఒక్కొక్క రైతు వేదికకు 10 గుంటల స్థలం మొదలుకొని ఒక ఎకరం వరకు తలం కేటాయించారు. వీటి నిర్మాణం కూడా గత ప్రభుత్వము యుద్ధ ప్రాతిపదికపై నిర్మింపజేసి ప్రారంభోత్సవాలు జరిపి రైతులకు సేవలందించేందుకు అందుబాటు లోకి తెచ్చింది. నేటికీ రైతు వేదికల్లో తగిన సౌకర్యాలు లేవు. మంచినీటి సౌకర్యము లేకపోగా సరిపడా వసతులు లేవు. భద్రత కూడా లేకుండా ఉంది. సరైన నిర్వహణ లేకపోవడంతో విలువైన వస్తువులు దెబ్బతింటున్నాయి. పలు రైతు వేదికల ప్రధాన గేట్లు కూడా దెబ్బతిన్నాయి. కొన్ని రైతు వేదికలకు నేటికీ విద్యుత్ సౌకర్యం లేదు. ఈ క్రమంలోనే ప్రభుత్వము రైతు వేదికల బలవపేతంపై దృష్టి సారించింది. రైతులు పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా రైతు వేదికల సమీపంలోనే అన్ని రకాల హాయ్ సహకారాలు అందించడం ఈ వేదికల లక్ష్యం. రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారు. అంతేకాకుండా అవసరాన్ని బట్టి గోదాములు విత్తనాలు ఎరువులు ధాన్యం నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 314 క్లస్టర్ గ్రామాల్లో మాత్రమే ఈ రైతు వేదికలను నిర్మించారు. ప్రభుత్వపరంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రైతు వేదికలను ఉపయోగించుకుంటున్నారు. ప్రభుత్వపరంగా సభలు సమావేశాలు ఈ వేదికల్లో నిర్వహిస్తున్నారు. దీంతో రైతు వేదికల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి సక్రమంగా నిర్వహించి బలోపేతం చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వము రైతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.

వ్యవసాయ రంగంలో వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. దేశంలో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నారు.

ఇప్పటికే యాంత్రికరణ పెద్ద ఎత్తున వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. వ్యవసాయ కూలీలతో పని లేకుండానే యంత్రా లతో వరి కోతలు, పంట నూరిపిడి, గడ్డి మోపులు కట్టడం తదితర పనులు యంత్రాలతో విరివిగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సైతం రైతులు యంత్రాలను పెద్ద ఎత్తున వినియోగిస్తూ తక్కువ సమయంలో వ్యవసాయ పనులను పూర్తి చేసుకుంటున్నారు. రైతు వేదికల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ప్రభుత్వానికి నివేదిక లు పంపారు. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు జరిపించి పూర్తిస్థాయిలో రైతు వేదికలను వినియోగంలోకి తేనున్నారు.

# ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యదర్శి అడగాగా జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకై జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణ విషయమై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధింపు, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లఏర్పాట్లన్నిటిని పూర్తి చేసామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా ఏర్పాటు చేయనున్న పోలీస్ బందోబస్తు పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, ప్రశ్నపత్రాలు ఏర్పాటు చేసే చోట పోలీసు భద్రత కు గార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని, ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేస్తామని, 144 సెక్షన్ ను కచ్చితంగా అమలు చేస్తామని, పరీక్ష రోజున జిరాక్స్ కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైస్ లను తీసుకు వెళ్లకుండా తనిఖీని కట్టుదిట్టం చేయాలని, అందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రథమ చికిత్స తో పాటు, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని ,అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఎవరు పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకు వెళ్లకుండా చూడాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, ఎవరైనా వినికిడి లోపం ఉన్నవారికి స్టికర్లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సాధ్యమైనంతవరకు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని, మార్చి 31 లోపు రెగ్యులరేషన్ చేసుకున్న వారికి 25 రిబేట్ ఇస్తున్న విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ ఆమిత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.




# రమణీయం... శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

కళ్యాణం"..యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడ ( అన్నవరం) గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం అంగరంగ వైభవంగా పద్మావతి అళిమేళ్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారి తిరుకళ్యాణం సందర్భంగా అర్చకులు వేద పండితులు నడివాడ వెంకట నరసింహ్మా చార్యులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కళ్యాణ సేవను జరిపారు. అనంతరం కళ్యాణ మండపంలో స్వామి, అమ్మవాళ్లను తీసుకొచ్చి కళ్యాణ తంతు చేపట్టారు. పద్మావతి అళిమేళ్ మంగ సమీతుడైన వెంకటేశ్వరుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నర పైగా నిత్య తీరు కల్యాణం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన ఈ కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అంది రాజేందర్,పుల్జాల విజయ్ చందర్ లు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. రాత్రి హనుమంత సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్, కమిటీ సభ్యులు గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్, పంజాల రామారావు గౌడ్, ధరావత్ రత్తుసింగ్, మక్తాల శ్రీశైలం గౌడ్, గడ్డం రవి, ఆల్వాల కాటమయ్య గౌడ్, ఎలిమినేటి శంకర్ రెడ్డి, మంచాల రాజేశ్వర్, ప్రధాన అర్చకులు నడివాడ వెంకట నరసింహ్మా చార్యులు, ధర్మకర్త డాక్టర్ అంది రాజేందర్ నాయకులు గాదె నరేందర్ రెడ్డి, పంజాల బాలరాజ్ గౌడ్, రావుల నవీన్ కుమార్, శేఖర్, భుజంగరావు, శ్రీశైలం గౌడ్, కృష్ణ, నరహరి, సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

# తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి..)

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేప ట్టాలని సూచించారు. వేసవికాలంలో ప్రజ లకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగిం చేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితిలో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ డివిజ న్లోని మండల,గ్రామాలవారిగా నీటి సరఫరా కొరకు పైపులైన్లు లీకేజీలు, మరమ్మత్తులు, సరఫరా సమస్యలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. మండలాలలో అలాగే మున్సి పాలిటీలలో బోర్ల పనితీరును పరిశీలించాలని, తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన తర్వాతనే నీటి సరఫరా చేయాలని తెలిపారు. ప్రతి మండలం లోని నీటి నిల్వలను, గ్రామాల వారీగా ట్యాంకులు కెపాసిటీని అందుతున్న సరఫరాను గూర్చి పంచాయతి సెక్రటరీలను అడిగి తెలు సుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా వాటర్ సప్లై అన్ని గ్రామాలకు, మున్సిపల్టీలకు అందాలని, నీటి పంపిణీ ఓచ్చార్స్ ద్వారా జరగాలి, క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలి, సరఫరాలో ఎక్కడ లోపం లేకుండా చివరి ఇంటి వరకు నిరం దించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే లోకల్ సోర్స్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసు కోవాలన్నారు. గ్రామాలలోని బోర్లను కూడా పరిశీలించి, వాటి నీటి క్వాలిటీ చెక్ చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ కోదాడ డివిజన్లో చాలా తక్కువగా ఉందని, అన్ని గ్రామాలలో సుమారు 100 మంది కూలీలు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రట రీలు గ్రామంలో జరిగే అన్ని పనులపై అవగా హన కలిగి ఉండాలన్నారు. అన్ని పంచా యతీ లలో గల బోర్వెల్స్ వద్ద నేటిని వృధా కాకుండా, బోర్ వెల్స్ వద్ద రీఛార్జి స్ట్రక్చర్స్ ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ సరిగా కనిపించడం లేదని చలవ పందిళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎంజిఎ న్ఆర్జిఎస్ కింద చేపట్టిన సిసి రోడ్లు చేసేవారితో పంచాయతీ కార్యాలయాల్లో, అవసరమైన పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప భాగ్యంగా భావించి పనిచేయాలని ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే అందాలని, రాష్ట్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సూర్యాపేట జిల్లా ముందుం డాలని కలెక్టర్ తెలిపారు. మండలాలలో మోడల్ హౌస్ లో నిర్మాణం జరుగుతున్నవని వాటిని ఒకసారి అందరూ తప్పక పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ,కుటుంబ బాధ్యత కూడా అంతే ముఖ్యమని, ఉద్యోగులందరూ తప్పక హెల్మెట్ వాడాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వివి అప్పా రావు, ఆర్డీవో సూర్యనారాయణ, మిషన్ భగీ రథ ఇంట్రా, గ్రిడ్ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిఎల్పిఓ యాదయ్య, తాసిల్దార్ వాజిద్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

## సైన్స్ తోనే దేశాభివృద్ధి

పెద్దవూర ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సైన్స్ తోనే దేశాభివృద్ధి అని సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర యందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు,ఉపన్యాస పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేయడం జరిగినది కార్యక్రమాలు సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి, కృష్ణయ్య సైన్స్ ఉపాధ్యాయులు చంద్రమణి, ఇందుమని భాస్కర్ అనిల్, రూప, షాహిన్,సుల్తాన్ పాల్గొన్నారు,

## సైన్స్ ఫెయిర్ లో ఆకట్టుకున్న శ్రీసాయి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

పెద్ద అడిశర్లపల్లి,28 ఫిబ్రవరి,ప్రభాతవార్త:




సైన్స్ తోనే దేశాభివృద్ధి అని పాఠశాల కరస్పాండెంట్ వడ్లపల్లి చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శ్రీ సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాల పిఏపల్లి యందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ప్రారంభించారు.పిఏపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫైర్ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వడ్లపల్లి చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిజ్ఞానంతో రూపొందించిన సైన్స్ ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి, విద్యార్థులు ప్రదర్శించిన స్టాల్లు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. రాంరెడ్డి, ఉపాధ్యాయులు నైదిబాబు,నీరజ, శోభారాణి, వెంకట్,ప్రేమ్,మహేష్,కుర్షిద్,నయోమి,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఎంఈఓ

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:



విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం హాలియాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కుకుదాల రాములమ్మ జ్ఞాపకార్థం పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని నుంచి వచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని తెలిపారు. అంతకుముందు సరస్వతి పూజను నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ అరకపల్లి ఆంజనేయులు, వికారాబాద్ శ్రీ శ్లోకా స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుదాల ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుకుదాల హైమావతి, మజ్జిగ అశోక్ రెడ్డి, చలమల వెంకటరెడ్డి, ఎడవల్లి సుధారాణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూర్ మోడల్ స్కూల్లో సైన్స్ డే సెలబ్రేషన్స్

నిడమనూరు ప్రభాతవార్త



ఫిబ్రవరి 28 మండల కేంద్రంలోని నిడమనూరు లో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల లో సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ నిర్వహించడం జరిగింది, అదేవిధంగా విద్యార్థులు వినూత్నమైన రీతిలో కొత్త ఆవిష్కరణ లతో కూడిన ప్రాజెక్టులు తయారు చే యడం జరిగింది. వి ద్యార్థులు చాలా ఉత్సా హ ంగా తయారుచేసి ప్ర దర్శి ంచారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల, జి శ్రీనివాస్ రెడ్డి, వి సైదులు, నాగూర్ వల్లి, సైదా నాయక్, సంధ్య, షహీన్, పద్మావతి, సుధారాణి క్రాంతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

హాలియా, ప్రభాతవార్త,




ఫిబ్రవరి 28: టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, టైలర్ షాపులకు ఉచిత కరెంటు అమలు చేయాలని హాలియా టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐటిపాముల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హాలియాలో టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హొవెల్స్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండల స్థాయిలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లు నిర్వహించాలని, వయోవృద్ధులకు పెన్షన్ అమలు చేయాలని, ఆరోగ్య భీమా కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు హాలియా ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం రమణయ్య, ఆదిమూల ఆంజనేయులు, గడ్డం కృష్ణ, ముసిని యాదగిరి, రాము, వి.టీ. , బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి, చైతన్య,గడ్డం శీను, రాపోలు మంగయ్య, పున్న కృష్ణ, శంకర్, కర్ణాకర్, జగన్నాథం, శ్రీను నాయక్, పున్న శివ, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రయోగాలకు సైన్సు దోహదం: డాక్టర్ రామకృష్ణ

హాలియా, ప్రభాతవార్త,



ఫిబ్రవరి 28: కొత్త టెక్నాలజీని కనుగొనేందుకుగాను సైన్స్ ప్రయోగశాలగా దోదపడుతుందని హాలియా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సంబరాల్లో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైన్స్ అనేది చదివేది కాదు చేసేదని సైన్స్ మీద ఆసక్తి గల ఉపాధ్యాయులు, విద్యార్థులు మాత్రమే ప్రయోగాలను చేయగలరు అన్నారు. అదేవిధంగా విద్యార్థులు బీపీ, షుగర్ టెస్టులను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు సతీష్, విజయభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు , విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టైం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

హాలియా, ప్రభాతవార్త,



ఫిబ్రవరి 28: డాక్టర్ సి.వి రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవం, సైన్స్ ఫేర్ ను హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి సి. వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సైన్స్ యొక్క అవసరాన్ని గూర్చి మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో సైన్స్ యొక్క ప్రగతి ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన వివిధ రకాలైన ప్రయోగాలను, పరికరాలను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించి బహు మతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లితండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## న్యూ కిడ్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:



నోబుల్ బహుమతి గ్రహీత డాక్టర్ సి.వి.రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియాలోని న్యూ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ను ప్రధానోపాధ్యా యురాలితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్ ఎఫెక్టు పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు చేసిన పలు ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్ లో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనాది శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో శుక్రవారం సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. అనేక రకాలైన సైన్స్ విజ్ఞాన ప్రయోగాలను విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించారు. సామాన్య, భౌతిక, రసాయన, జీవ, సాంఘీక శాస్త్రాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. భారత శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ పూల మాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ది పద్మ, డి స్వప్న, ఎస్ జ్యోతి, ఆసియా, నమ్ముల ఆనంద కుమార్, బి శ్రీనివాస్ రెడ్డి, బి కన్నయ్య, శమీమున్నీసా బేగం, ఎం ధనలక్ష్మి, పి స్వాతి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, కే మోనిక, సీహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, జే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి...

## .రానున్న వేసవికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి..

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

కోదాడ డివిజన్లో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకిత భావంతో పనిచేయాలని, నీటి సరఫరా కోరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డివిజన్లో మంచినీటి సరఫరా పరిస్థితిపై ఎంపీడీవోలు ,ఎంపీఓవోలు, మున్సిపల్ కమిషనర్, రూరల్ వాటర్ సప్లై విభాగం ఈఈ, డిఇ లు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితిలో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ డివిజన్లోని మండల,గ్రామాలవారిగా నీటి సరఫరా కొరకు పైపులైన్ల లీకేజీలు, మరమ్మత్తులు, సరఫరా సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలో అలాగే



మున్సిపాలిటీలలో బోర్ల పనితీరును పరిశీలించాలని, తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన తర్వాతనే నీటి సరఫరా చేయాలని తెలిపారు. ప్రతి మండలంలోని నీటి నిల్వలను, గ్రామాల వారీగా ట్యాంకులు యొక్క కెపాసిటీని అందుతున్న సరఫరాను గూర్చి పంచాయతి సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా వాటర్ సప్లై అన్ని గ్రామాలకు, మున్సిపల్టీలకు అందాలని, నీటి పంపిణీ ఓచ్చార్స్ ద్వారా జరగాలి, క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలి, సరఫరాలో ఎక్కడ లోపం లేకుండా చివరి ఇంటి వరకు నిరందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే లోకల్ సోర్స్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని బోర్లను కూడా పరిశీలించి, వాటి నీటి క్వాలిటీ చెక్ చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ కోదాడ డివిజన్లో చాలా తక్కువగా ఉందని, అన్ని గ్రామాలలో సుమారు 100 మంది కూలీలు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామంలో జరిగే అన్ని పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని పంచాయతీలలో గల బోర్వెల్స్ వద్ద నేటిని వృధా కాకుండా, బోర్ వెల్స్ వద్ద రీఛార్జి స్ట్రక్చర్స్ ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ సరిగా కనిపించడం లేదని చలవ పందిళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎంజిఎన్ఆర్జిఎస్ కింద చేపట్టిన సిసి రోడ్లు చేసేవారితో పంచాయతీ కార్యాలయాల్లో, అవసరమైన పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప భాగ్యంగా భావించి పనిచేయాలని ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే అందాలని, రాష్ట్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సూర్యాపేట జిల్లా ముందుండాలని కలెక్టర్ తెలిపారు. మండలాలలో మోడల్ హౌస్ లో నిర్మాణం జరుగుతున్నవని వాటిని ఒకసారి అందరూ తప్పక పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ,కుటుంబ బాధ్యత కూడా అంతే ముఖ్యమని, ఉద్యోగులందరూ తప్పక హెల్మెట్ వాడాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వివి అప్పారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిఎల్పిఓ యాదయ్య, తాసిల్దార్ వాజిద్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

# నడిగూడెంలో తాగునీటి సమస్య

*నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంలో పలు వీధుల్లో తాగునీటి సమస్య తీవ్రమైంది. నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బృందావన పురం గ్రామ సమీపాన ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ నుండి పైపులైన్ ద్వారా సక్రమంగా నీరు సరఫరా జరగడం లేదు. నెలరోజులుగా నీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన లేకుండా పోయింది. గ్రామపంచాయతీ సిబ్బందికి నీటి సరఫరా విషయంలో జరుగుతున్న అంతరాయాన్ని వివరించినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులు ప్రయత్నించకపోవడం శోచనీయ మంటున్నారు. స్థానికంగా ఉన్న మంచినీటి ట్యాంక్ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ బృందావనపురం వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ నుండి మాత్రం నీటి సరఫరా విషయంలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. గత ఐదారు సంవత్సరాలుగా సదరు విద్యుత్ మోటార్ నుండి నీరు మంచిగా సరఫరా జరిగింది. నెల రోజుల నుండి మాత్రం ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. జిల్లా స్థాయిలో అధికారులు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. నడిగూడెంలో మాత్రం సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. నీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్నారు. సమస్యను జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరిచేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.

*కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*

ప్రముఖ భారత శాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుకొన్న "రామన్ ఎఫెక్ట్ " గౌరవార్థం దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన నిర్వహించుకునే జాతీయ సైన్స్ దినోత్సవం పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసం స్థలలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారని, రామన్ ఎఫెక్ట్ఖి 1928 ఫిబ్రవరి 28వ తేదీన ఆవిష్కరణలోకి వచ్చినదని అందుకే ఈ చారిత్రా త్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, సైన్స్ రంగం పట్ల ఆసక్తినీ పెంచుకోవాలని సూచించారు. బౌతిక శాస్త్ర అధ్యాపకులు సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,



ప్రతి సంవత్సరం ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారని, ఈ 2025వ సంవత్సరంలో ఖివికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారతఖి థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. రామన్ ఎఫెక్ట్ఖి లేదా ఖిరామన్ స్కాట రిం గ్ఖి ప్రకారం ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు అది చెల్లాచెదురుగా వెళ్లి ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుంది తెలిపారు. ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందడానికి ఉపకరించిందని గుర్తు చేశారు. ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభుత్వం సి.వి రామన్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడసా రాణి మేడం సి.వి.రామన్ చిత్రపటానికి పూల మా లలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి సైన్స్ ద్వారానే సాధ్యమైందని మూఢనమ్మకాలు మూఢ ఆచారాలను రూపుమా పాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు,ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, డాక్టర్ తీ.సైదిరెడ్డి కే.నాగిరెడ్డి, భౌతిక శాస్త్రం అధ్యాపకులు ఏ.సుమలత, వి.శ్రీలత, జి. సైదులు, ఆకుల రాజు, వి వెంకటేశ్వరరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

*నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



:జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో పలు ప్రయోగాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. రాకెట్ ప్రయోగము తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణము పర్వతాల నమూనా, వాటర్ సైకిల్ ,గ్యాస్ కట్టర్ వంటి ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, బుస్స మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి విద్యార్థి తమలో ఉన్న వినూత్నమైన ఆలోచనలను కార్యరూపంలో ఉంచాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రమ్య, సైదులు, వీరయ్య, రాంబాబు, హర్ష, లక్ష్మి , రజియా, నాగమణి, త్రివేణి ,వైదేహి పాల్గొన్నారు.

# నాయకుల సంతాపం

*నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన బూత్కూరి సౌరమ్మ మృతి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. మృతురాలు చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొని సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు,వివిధ పార్టీల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి ,ఏపూరి సుధీర్ , సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ లు సురేష్ చలపతి, వెంకటేశ్వర్లు, చిన్నకోటిరెడ్డి, రమేష్ ప్రసాద్, కొండల్ రావు, పళ్ళనర్సిరెడ్డి, దేవ బత్తిని నాగార్జున రావు, మల్లేష్ యాదవ్ ,కామేష్ బాబు, పివి రావు, లాల్ మహమ్మద్, తదితరులు సౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

*కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*

శుక్రవారం ప్రపంచ టైలర్స్ డే ను పురస్కరించుకొని వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో కోదాడ వాసి సీనియర్ టైలర్ దీకొండ నరహరి(80)



ను శాలువాతో సత్కరించి ,టైలరింగ్ కి సంబంధించిన దారపు ఉండలు, స్కేలు,పలు వస్తువులు అందించి స్వీట్స్ అందజేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు మాట్లాడుతూ గత 65 సంవత్సరాలు గా టైలరింగ్ వృత్తినే నమ్ముకొని ఇప్పటికీ అదే వృత్తిలో ఉన్నారు అని,ధరించిన వస్త్రం వ్యక్తి హుందాతనాన్ని తెలుపుతుంది, ఎంత ఖరీదైన వస్త్రమైనా అది అందమైన డ్రెస్ గా మారిందంటే అది టైలర్ నైపుణ్యమే అని నరహరిని ఇతర టైలర్లను అభినందించారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి చల్లా విజయ శేఖర్, డిపిసి ఇమ్మడి సతీష్ బాబు ,ఆర్ సీ బెలిదే భరత్ ,జడ్ సీ వంగవీటి నాగరాజు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి మరియు టైలర్స్ రహీమ్,ఇబ్రహీం,జమాల్ దస్తగిరి ,మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో

తుర్కపల్లి ,ఫిబ్రవరి 28 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసచారి, పలుగుల సతీష్ కుమార్, ధూళిపాల జ్యోతి, ముసుగుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, బండి మధుకర్, రాజమైన అంబాజీ ,ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమోళి పాల్గొన్నారు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం...... తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు అందించిన విజ్ఞానాన్ని మానవ ప్రగతికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి ,ఫిబ్రవరి 28 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు .ఈ సందర్భంగా క్విజ్, వకృత్వము, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము, మెడల్స్ ను అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపాల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష లావణ్య, జకియా ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్యదర్శి పై చేసిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవం

## లిఖితపూర్వకంగా ఎంపీఓ కు అందజేసిన గ్రామస్తులు

రాజాపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవా

రాజపేట మండలం పుట్టగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిపై కొందరు వ్యక్తులు కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవమని, నిబంధనల ప్రకారం ఉద్యోగం చేస్తున్నందుకే గిట్టని వారు కార్యదర్శి పై ఫిర్యాదు చేశారని ఎంపీఓ ఆవుల కిషన్ కు పుట్టగూడెం గ్రామస్తులు శుక్రవారం లిఖితపూర్వకంగా పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కు కొందరు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీ ఓ ఆవుల కిషన్ శుక్రవారం పుట్టగూడెం గ్రామంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కార్యదర్శి పై వచ్చిన అభియోగాలు అవాస్తవమన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవం

మోటకొండూర్ ఫిబ్రవరి 28 ప్రభాతవా ర్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోజాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు సివి రామన్ జాతీయ పురస్కారం వచ్చిన సందర్భంగా సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు సైన్స్ కు సంభదించిన ప్రయోగాలు తయారు చేసి ప్రదర్శన చేసారు అదేవిధంగా సైన్స్ కు సంభందించిన స్కిట్ విద్యార్థులు ప్రదర్శించిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్విజ్ పోటీలు నిర్వహించారు అదేవిధంగా సైన్స్ కు సంభందం ఉన్న చిత్రం లు రంగోలి ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కలకోట రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంచాల భవాని, అండాలు, రాజశేఖర్ రెడ్డి, సుధారాణి, గండ మల్ల విశ్వరూపం, నాతి మల్లేశం, ఎండీ ఫరూక్, చోళ్ళేటి శ్రవణ్ కుమార్, శ్రీలత, రమేష్ రేణుక పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు చేసి ప్రదర్శన చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సరోజా దేవి, పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని పిల్లల ప్రతిమలను తిలకించి అభినందించారు. ఇందులో భాగంగా పిల్లలకు వచ్చే విద్యా సంవత్సరం నుండి సిబిఎస్సి తరహా లో పాఠాలను బోధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .నోబెల్ అవార్డు గ్రహీత సి.వి.రామన్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లో విద్యార్థులు ఏర్పాటు చేసినా రోబోటిక్ ప్రదర్శనను ప్రిన్సిపల్ అంబటి శోభారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సివి రామన్ పరిశోధనలు భారతదేశాన్ని అగ్రగామిగా తయారు చేశాయని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం శాస్త్రీ ఆలోచనలు పెంపొందించుకోవాలని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరిన్ని ప్రయోగాలు జరపాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, సతీష్ కుమార్ ,వినోద రాణి ,మధు, రోజా రమణి ,సంగీత ,నవనీత, సత్య సిద్ధార్థని మహేష్, అరవింద్, రమేష్ రెడ్డి ,సరిత కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ఆలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎవరెస్టు హైస్కూల్లో నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని అన్నారు వివిధ అంశాలను వెలుగులోకి తీసుకువచ్చిన శాస్త్రవేత్తల సేవలను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగస్తులు బాలరాజు, సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత బాయ్,తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా పలకలు పంపిణీ

రాజాపేట ఫిబ్రవరి 28 ప్రభాతవా



సామాజిక ఉద్యమకారుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కూతురు ఉద్యమ అలియాస్ ఇవాన్షిక 3వ, జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పారుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు,స్వీట్లు పంపిణీ చేసారు .ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పుట్టినరోజుల పేరిట విచ్చలవిడిగా వృధా ఖర్చు చేసే బదులు పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తన కూతురు జన్మదినం సందర్భంగా వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన వివిధ వర్గాల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి ఆదరాభిమానాలు ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నేత కడారి శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి టీచర్ ఆర్. నిర్మల, అంగన్వాడి ఆయా పాల్గొన్నారు.

# విద్యార్థుల కు మెరుగైన భోజనం అందించాలి

ఆలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులకు మరింత మెరుగైన భోజనం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత్ రావు అన్నారు. శుక్రవారం ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా .ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల భోజనంలో మరింత మార్పులు తెచ్చి నాణ్యమైన భోజనం అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ ఎర్ర లక్ష్మి, ప్రధానోపాధ్యారాలు దూసరి మంజుల, తహసీల్దార్ అంజిరెడ్డి, దూడలా వెంకటేష్, మేఘరాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

**...టియుడబ్ల్యూజెహెచ్ 143 జిల్లా అధ్యక్షులు జయశంకర్‌గౌడ్**



**చండూరు.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:** జర్నలిస్టుల హక్కుల సాధనకోసం ఉద్యమానికి సిద్ధం కావాలని టియుడబ్ల్యూజెహెచ్143 జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం టియు డబ్ల్యూజెహెచ్ 143 ఆధ్వర్యంలో గట్టుప్పల్‌లోని రైతు వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్న లిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కైనా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. టియుబ్ల్యూజె ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలుగకుండా,వారి సంక్షేమం కోసం మాత్రమే పని చేస్తుందని జయశంకర్ వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించు కోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకోవడం జరిగిందని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ,ఒక్కో కుటంబానికి రూ. 2లక్షలు సహాయం అందించడంతోపాటు వారి పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు అండగా నిలిచిన చరిత్ర టియుడబ్ల్యూజెహెచ్ 143కి దక్కుతుందని అన్నారు. జర్నలిస్టుల యూనియన్ పటిష్టతకు మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ యూనియన్ గుర్తింపు కార్డులను జారీ చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకరవ్గం లోని చండూరు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్, మునుగోడు మండల కమిటీలను ,నూతన కమిటీలను వెంటనే ఏ ం ా ్ ట ు చేయాలన్నారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలో చోటు కల్పిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశానికి ఐజెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవార్ భాస్కర్ హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురు పాదం మాట్లాడుతూ జర్న లిస్టులకు పైసా ఆదాయం లేకున్నా, విభే ధాలతో కలిసికట్టుగా ఉండటం లేదని ,ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదం లో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశాన్ని టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్‌గౌడ్ నిర్వ హించారు. టియుడబ్ల్యూజె 143 నూతనకమిటి అధ్యక్షులుగా బొడ్డు సతీష్‌గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూరి్త స్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం.గాలయ్య, శ్రీశైలం, రామ స్వామి, జి.వినోద్‌కుమార్, పాల్గొన్నారు.




## చెరువుగట్టు గుండం పరిసరాలను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**...గండు శ్రీకాంత్‌గౌడ్**



**చండూరు.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చెరువుగట్టు రామ లింగేశ్వరస్వామి ఆలయ గుండం పరిసరాలలో భక్తులు విడిచిన దుస్తులు, ఇతర వస్తువులను ఎప్పటికపుపడు తీసివేయించి ,ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ఆలయ అధికారులు ,సిబ్బంది చర్యలు తీసుకోవాలని బిజెపి ఓబిజి చండూరు పట్టణ అధ్యక్షుడు గండు శ్రీకాంత్‌గౌడ్ కోరారు. ఆయన ఇటీవల ఆ పరిసరాలను పరిశీలించి, అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిపారు. తక్షణమే సంబందిత అధికారులు స్పందించి శుభ్రతను పాటించేవిదంగా చర్యలు తీసుకొని భక్తులకు సహకరించాలని కోరారు.

## సైన్స్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుంది

**...ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా. శ్రీనివాసులు**

**చండూరు.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:** సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని ,విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సర్ సివి రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధ, ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వారిలో సర్ సివి రామన్ అగ్రగణ్యుడని అన్నారు. రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28న భారతదేశం మొత్తం సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని




తెలిపారు. 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న భారతీయ శాస్త్రవేత్త అని, ఆయన సైన్స్‌కు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని 1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిందని తెలిపారు. తదనంతరం సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు, క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించిన జిల్లా అధికారులు

*మర్రిగూడ.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మర్రిగూడ మండలం కుదాబక్షుపల్లి గ్రామంలో తాగునీటి సరఫరాను శుక్రవారం ఆది నుండి తుదివరకు సంబందిత జిల్లా అధికారులు పర్యవేక్షించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాను ప్రతి ఇంటికీ అందుతున్నాయా, లేదా ,స్థానిక అధికారులు చేరవేస్తున్నారా లేదా అనే అంశంపై ఇంటింటికీ వెళ్లి కుటుంబ మహిళలతో, సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామంలోని పాఠశాల ,అంగన్వాడీ కేంద్రాలలో కూడా పంచినీటి సరఫరా పూర్తి స్థాయిలో అందుతున్నాయా, లేవా అని పూర్తి స్థాయిలో జిల్లా ఆర్‌బబ్ల్యూఎస్ అధికారులు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బ్ల్యూఎస్ ఈఈ యాదయ్యు, ఏఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యూసి ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ యూసుఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చండూరు జాతర కరపత్రాలు విడుదల

*చండూరు.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మార్చి 4 నుండి 9వ తేదీవరకు చండూరు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందుకు సంబందించి కరపత్రాలను శుక్రవారం శ్రీ మార్కండేయస్వామి దేవాలయంలో శుక్రవారం విడుదల చేశారు. మార్చి 4వ తేదీ మంగళవారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, 6న గాయత్రీ యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ నీళా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోమటి వీరేశం, గుర్రం భిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, గుంటి వెంకటేశం, గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, చెరుపల్లి వెంకటేశం, చెరుపల్లి అంజయ్య, రావిరాల నగేష్ ,కౌన్సిలర్ కోడి వెంకన్న, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, జూలూరు వెంకటేశం, తిరందాసు శ్రీనివాసులు, దుస్స గణేష్, సంగెపు మల్లేష్, రాపోలు ప్రభాకర్, గుంటి యాదగిరి, గంజి గంగాధర్, అశోక్, కలిమికొండ కిరణ్, చిలుకూరి మణికుమార్, బొల్ల శ్రీకాంత్, తిరందాసు భాస్కర్, గంజి భిక్షం, చెరుపల్లి సాయి, ఏలె శ్రీనివాసులు, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ ,చెరుపల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాశం అశోక్‌రెడ్డి ఉద్యోగ విరమణ

*కొంమల్లేపల్లి.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



సుమారు 30 సంవత్సరాలు ఉపాద్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేసిన, ఉత్తమ ఉపాద్యా అవార్డు గ్రహీత పాశం అశోక్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈవో ఆర్. నాగేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఎంతోమందిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే అవకాశం ఒక్క ఉపాద్యాయునికే ఉంటుందని అన్నారు. ఉపాద్యాయుడు నిరంతర విద్యార్థి అన్నారు. అంకితభావంతో పనిచేసిన పాశం అశోక్‌రెడ్డి సునిత దంపతులను తోటి ఉపాద్యాయులు మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఉన్నత పాఠశాల పాఠశాల ఉపాధ్యక్షులు బంధుమిత్రులు, లైన్‌మెన్ పాశం వేణుగోపాల్‌రెడ్డి శోభ దంపతులు, పాశం అనన్య, పాశం సాహితి, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

*మర్రిగూడ.28ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం శాశ్వత అన్నదాతలు మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, కర్నాటి రాజమణి రామయ్య దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పొనుగోటి అంజన్‌రావు, ఎల్‌వి శర్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు, వీరమల్ల లోకేష్‌గౌడ్, బాలయ్య, శేఖర్, వెంకటయ్య, సైదులు, కృష్ణ, సంతు, భాస్కర్‌రావు, గ్రామస్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమాజ వికాసంలో సైన్స్ తోడ్పాటు గొప్పది

డా.వై.మోహన్ రెడ్డి ప్రముఖ వైద్యులు,మమతా నర్సింగ్ హోమ్స్

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 28*



అంతరిక్ష రహస్యాలను ఛేదించే మేధాశక్తి ఉన్నప్పటికీ మానవులు ఇంకా మంత్రాలు మాయల్ని నమ్ముతున్నారని,మూఢ నమ్మకాలు జీవితాల్ని బలి గొంటాయని, శాస్త్రీయ స్పృహతో ఆలోచిస్తూ ప్రయోగాలు చేస్తూ విద్యార్థులు గ్రామాల్లో సైన్సును ప్రచారం చేయాలని,చదువులేని చోటకి విజ్ఞానం వెళ్లదని, అందుకే అందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రముఖ వైద్యులు మమతా నర్సింగ్ హోం నిర్వాహకులు డా.వై.మోహన్ రెడ్డి అన్నారు. ఈ రోజు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్సు విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సైన్సు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి డా.మోహన్ రెడ్డి మాట్లాడారు.సైన్సు మానవాళికి చేస్తున్న మేలు ఎంతో ఘనమైందని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ సైన్సు రంగంలో శాస్త్రవేత్తలు జరిపిన కృషి సైన్సునే కాకుండా సామాజిక శాస్త్రాలను కూడా ప్రభావితం చేసిందని,శాస్త్రవిజ్ఞానం మూలంగానే సమాజంలోని అంతరాలు,అసమానతలు రూపుమాపబడ్డాయని, రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 ఏ ( హెచ్) సైతం పౌరులందరూ శాస్త్రీయ స్పృహను కలిగి ఉండాలని కోరుతుందని, సైన్సు అనేక చిక్కుముడులను విప్ప గలిగిందని విద్యార్థులకు సైన్సు ప్రాముఖ్యతను గుర్తుచేశారు. సమావేశానికి ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ సమన్వయకర్తగా వ్యవ హరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,శంకర్, సతీష్ భౌతిక శాస్త్ర రంగంలో సి.వి.రామన్ పరిశోధనా పటిమను కొని యాడారు. సభా కార్యక్రమానికి ముందు డా.వై .మోహన్ రెడ్డి సైన్సు విభాగం నిర్వహించిన ప్రదర్శను ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. అధ్యాపకులు హరిత, మధుసూదన్ రెడ్డి, శివశంకర్,శ్రీను,ఉపేందర్, నర్సింహాచారి, కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్, సుదర్శన్,కార్తీక్, విద్యార్థినీవిద్యార్థులు పాలొ న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్సు క్విజ్, ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు లోకేశ్,నస్రీన్,జగదీశ్, శ్రుతి, సిరి,విష్ కుమార్,మనోజ్ లకు ఐదు వందల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ముఖ్యఅతిథి చేతుల మీదుగా అందజేశారు.




## టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 28*



ప్రపంచంలో ఎన్నో కులవృత్తులు ఉన్న మానవుని శరీర మాన రక్షణ కల్పించి అతి ముఖ్యమైన కులవృత్తి మేర కులవృత్తి టైలర్స్ డే పురస్కరించుకుని మేరు కులస్థుల ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన జెండాను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అవిష్కరించారు, అనంతరం పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ లో టైలర్స్ యునియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనిషి శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా బట్టలు కుట్టి, సమాజంలో గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచేది కేవలం మేరు కులవృత్తి దారులు మాత్రమే అనే విషయాన్ని మరిచిపోరాదు. టైలర్ షాపులలో కుట్టించే బట్టలు శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా ఉండడమే కాకుండా దీర్ఘ కాలం మన్నికగా ఉండి, ఎన్నిసార్లు ఉతికిన పాడవకుండా ఉండడం ప్రత్యేకత అన్ని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు, మేరు కులస్థులు, టైలర్స్ షాపు యజమానులు, కార్మికులు, పాల్గొన్నారు..

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*



విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటివారికి బోధన జరిపే స్వపరిపాలన దినోత్సవాన్ని చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు నకిరేకంటి శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఒక్కరోజు హెచ్ఎంగా, ఉపాధ్యాయులుగా, అధికారుల వేష ధారణలు వేసుకొని తమ పాత్రలను చక్కగా పోషించారు. ఉపాధ్యాయులుగా మారిన పలువురు విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించి మైమరిపించారు. జిల్లా కలెక్టర్ గా ఏర్పుల చైతన్య, ఆర్జేడీగా మేడి ధీశ్వనశ్రీ, జిల్లా విద్యాధికారిగా చింతకింది వితిక, మండల విద్యాధికారిగా షేక్ ఫర్వీన్ బీ, ఏపీపీ చైర్మన్ గా జి. శివనందిని, ప్రధానోపాధ్యాయులుగా సి.హెచ్ ఉదయ్ చిరులు పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్, ఎస్ఐ నకిరేకంటి ధర్మ మాట్లాడుతూ ఒక్కరోజు పాలనలో విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులోనూ ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎ. భవాని, ఎన్. మంజుల, బుంగపట్ల తిమ్మయ్య, ఎం. శిరీష, పి. అఖిల, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొన్న గాజుల సుకన్య శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 28*



సైన్స్ డే సందర్భంగా నకిరేకల్ మున్సిపాలిటీలో శ్రీ చైతన్య హై స్కూల్ వారిచే నిర్వహించిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ 13వ వార్డు కౌన్సిలర్ పోతుల సునీత రవి రవి మద్రూర్ మాజీ సర్పంచి స్వప్న లతో కలిసి సైన్సు ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని స్కూల్ విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సైన్స్ మ్యూజియాన్ని తిలకించి చిన్నారులకు అభినందనలు తెలియజేసి ఆహ్వానించిన స్కూలు యాజమాన్యానికి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసి నఈ కార్యక్రమంలో నగరికల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌ గోని రజిత శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్. పాల్గొన్నారు

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*





చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆరెగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆరెడ్ల వెంకట్ రెడ్డి, కె. రేవతి ఉపాధ్యాయులతో కలిసి నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పలు విధాల సైన్స్ నమూనాలు, రసాయనాలు, ప్రయోగాలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించారు. గుండ్రాంపల్లిలో విద్యార్థులకు సైన్స్ సంబందిత అంశాలపై క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. అండాలు, వెంకట్ రావు, అఫ్జల్ షరీఫ్, రాంరెడ్డి, వెంకటరమణ, రేణుక, పి. సుధాకర్ రెడ్డి, బి. అరుణ, ఎన్. రజిత, బి. మహేశ్వరి, ఎ. మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28*

దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అంటరానితనం, బాల వివాహములు, కుల వివక్ష,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం మొదలగు అంశాలపై దళితులకు అవగాహన కల్పించారు.మండలంలోని అమ్మన బోలు గ్రామం లోని ఎస్సీ కాలనీలో శుక్రవరాం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎల్. వెంకటేశ్వర్ రావ్ తహసిల్దార్, ఉమేష్ ఎంపీడీవో , భవాని ఎఆర్ఐ, అలేందర్ పంచాయతీ సెక్రెటరీ, మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోల నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేతపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త ఫిబ్రవరి 28** కేతేపల్లి మండలం కాసనగొడు గ్రామం లో గోళ్ళ నరసింహ మరణించడం జరిగింది ఐదవ రోజు చిన్నకర్మా జరుపుకుంటాన కుటుంబానికి 10.000 రూపాయలు వారి భార్య అయిన గోళ్ళ రాజమ్మ కు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ రాష్ట్ర నాయకులు ప్రసన్నరాజు ఈ కార్యక్రమంలో మాజీ నకిరేకల్ వ్యవసాయమార్కెట్ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ చల్ల పూలమ్మ బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు చెరుకు వెంకటాద్రి కుల పెద్ద మనుషులు మాచర్ల చంద్రయ్యా చెరుకు రోశయ్యా మాచర్ల శంకరయ్య బోజ్జ వెంకటయ్యా బొజ్జ అంజయ్యా గోల వెంకటయ్యా బో జ్జ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



## క్రెడిట్ కార్డ్ సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్త :జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 28*



మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడానికి మీకు ఫోన్ కాల్ ద్వారా లేదా లీలీలీ వస్తున్నట్లయితే, అది సైబర్ మోసగాళ్ళ పని అయ్యి ఉంటుదని వారి పట్ల జాగ్రత్త గా ఉండలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచే ఆఫర్‌తో సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి మిమ్మలను నమ్మించి దిజుజు, వీగిశి మరియు ఇతర వివరాల వంటి తెలుసుకొని క్రెడిట్ కార్డ్ హోల్డర్ యొక్క సున్నితమైన డేటాను పొంది మీ క్రెడిట్ కార్డు లో ఉన్న లిమిట్ ను ఖాళీ చేస్తారని అన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, ముఖ్యంగా మీ దితిళిదీ, దిజుజు నంబరు వీగిశి వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని తెలిపారు. ఏలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ ని [illegible] నందు లేదా 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరు.

---

## ఫీల్ పిన్స్ దేశానికి బియ్యం ఎగుమతి బియ్యాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంలో భాగంగా ఫీల్ పిన్స్ దేశానికి నల్గొండ జిల్లా హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి బియ్యం ఎగుమతి చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఫీల్ పిన్స్ దేశానికి ఎగుమతి చేస్తున్న బియ్యాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 శాతం బ్రోకెన్ తో బియ్యాన్ని ఫీల్ పిన్స్ దేశానికి ఒప్పందంలో భాగంగా ఆధునిక టెక్నాలజీ కలిగిన వజ్ర తేజ మిల్లును నుంచి ఎగుమతి చేస్తున్నామని 2023 24 సంవత్సరంలో రబీ కింద మిల్లర్లకు 80,769 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని అందజేశామని అందులో భాగంగా 1906 ఏసీకే ల సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1594 ఏసీకే ల బియ్యాన్ని డెలివరీ చేశారని ఇంకా 312 ఏసీకెల బియ్యాన్ని జిల్లాలోని మిల్లర్లు డెలివరీ చేయాల్సి ఉందని మార్చి 17వ తేదీ లోపు అట్టి బియ్యాన్ని డెలివరీ చేయాలని లేనట్లయితే అట్టి మిల్లర్లపై చర్యలు తప్పన్నారు. అదేవిధంగా 2024 25 ఖరీఫ్ బియ్యం డెలివరీ కూడా వేగవంతం చేయాలని సూచించారు. వారి వెంట డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం హరీష్, రైస్ మిల్లర్స్ జిల్లా గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, డిటి ముక్తార్ తదితరులు ఉన్నారు.

---

# నల్లగొండ వార్త

## గుడి నిర్మాణానికి అడ్డుకున్న భూయజమాని...

## ఆగ్రహించిన గ్రామస్థులు

### సర్వే చేసి అప్పగిస్తామన్న అధికారులు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28** నార్కెట్పల్లి మండల మాదా ఎడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గలశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి స్వయంభు పుట్ట రూపంలో 15 సంవత్సరాల క్రితం వెలిసింది. దీనిని చూసిన గ్రామ ప్రజలుకొబ్బరికాయలు కొట్టి పూజించడంతో భక్తులు పెరిగి క్రమేనా దాతలు ముందుకు వచ్చి పుట్టపైన షెడ్డు నిర్మాణం భక్తులకు నీటి వసతి కోసం ఒక బోర్ వేసి నీటిని నిల్వ చేయడానికి వాటర్ ట్యాంకు నిర్మాణం చేయడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి భక్తుల రద్దీ పెరడంతో సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురికావడంతో ఎడవల్లి గ్రామ ప్రజలు పెద్దలు అందరూ కలిసి గుడి నిర్మాణాన్ని దాతల సహాయంతో



నిర్మించి అన్ని సౌకర్యాలు కల్పిస్తే మరో ధర్వేశిపురం పుణ్యక్షేత్రంగా మారుతుందని, చుట్టూ ఉన్న ఇతర భూములు వారికి కూడా మేలు జరుగుతుంది కావున గుడిని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు అక్కడికి చేరుకుని చర్చిస్తున్న సమయంలో అక్కడ పక్కన భూమి ఉన్నటువంటి బక్కతట్ల యాదయ్య అనే రైతు గత కొంతకాలంగా దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని తనే తీసుకుంటూ స్వలాభపడుతూ ఉండడమే కాకుండా గ్రామ ప్రజలను దూషించి అడ్డుకున్నారు. ఆగ్రహించినగ్రామ ప్రజలు స్థానిక మండల రెవెన్యూ అధికారి ఎంపీడీవో ఎస్సై గ్రామపంచాయతీ సెక్రటరీలకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి అది రోడ్డు బౌండరీలో ఉన్నది లేనిది సర్వే చేసి మీకు అప్పగిస్తామని దీనిని ఎండోమెంట్ ద్వారా డెవలప్ చేసుకోండి అని చెప్పడంతో గ్రామ ప్రజలు వెళ్లిపోయారు. గుడి నిర్మాణానికి అడ్డు తగులుతున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

---

## అధికారుల్లో హడల్ .... ఆకస్మిక తనిఖీతో హల్‌చల్





### విధులపట్ల నిర్లక్ష్యాన్ని సహించం......

### వైద్యాధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

### ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇలా త్రిపాఠి

### ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దు

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 28*

అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరైతే చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. విధులపట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొంచెం ఘాటుగానే స్పంచారు. శుక్రవారం నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, మందుల స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరూధిని ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు సిబ్బంది ద్వారా ఆమె నిర్ధారించుకుని ఆమెకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ విషయంపై ఆమె స్పందిస్తూ ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్ హాజరు కావద్దని జిల్లా యంత్రాంగం పదేపదే అధికారులు, సిబ్బందికి తెలియజేస్తున్నప్పటికీ డాక్టర్ వరూధిని ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం లేకుండా, ఎలాంటి సెలవు పెట్టకుండా విదులకు గైర్హాజరు కావడం ఆమెకు విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నదని, అందువల్ల ఆమెపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బందితో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు తదితరులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి ఎలాంటి మందులు ఇస్తున్నారు, ఎటువంటి చికిత్సలు చేస్తున్నారనే విషయాలను స్టాఫ్ నర్స్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యాత్మక కేసులు వచేస్తే వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని సూచించారు.

అనంతరం ఆమె మండలంలోని చిన్న నారాయణ పురంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల హాస్టల్ కిచెన్‌ను, స్టోర్‌ను, అలాగే వంట సరుకులు, కూరగాయలు, పప్పు దినుసులు అన్నిటిని పరిశీలించారు. వంటగది శుభ్రంగా లేకపోవడంపై ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి ప్రశ్న, జవాబుల ద్వారా విద్య సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కాగా తమ కళాశాల హాస్టల్‌కు పక్కా భవనాన్ని మంజూరు చేయాలని ప్రిన్సిపల్, సిబ్బంది విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆమె వెంట నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

---

## శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠాన్ని సందర్శించిన నల్లగొండ డిఎస్పి. శివరాం రెడ్డి.

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 28*

నార్కట్పల్లి మండలంలోని ప్రసిద్ధ శివ క్షేత్రం ఉన్న చెరువుగట్టు గ్రామంలో నూతనంగా స్థాపించబడిన శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠాన్ని శుక్రవారం నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, నార్కెట్పల్లి సీఐ నాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఇటీవల ప్రతిష్టాపన చేసిన శివలింగం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రాంగణం లో మొక్కను నాటారు. అటు పిమ్మట శివజ్ఞాన పీఠాన్ని దర్శించుకుని ప్రతి అమావాస్య రోజు నిర్వహించే, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. కార్యక్రమంలో చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, బ్రహ్మశ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సోమేశ్వర శివజ్ఞాన పీఠం అధ్యక్షురాలు. [illegible] అరుణ, ధర్మాధికారి జయారపు రామకృష్ణ, నార్కట్పల్లి బి ఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, వుుంత నరసింహ, సరాబు శ్రీనివాస్, ఇడుకుల్ల సంపత్, పసునూరి వెంకన్న, మహిళ భక్తులు సరాబు పద్మ, అర్ధం కృష్ణవేణి, గట్టు లీల, స్రవంతి, పెద్ద సంఖ్యలో అమావాస్యకు విచ్చేసిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దు**

**పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్ణీత పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్ లతో పాటు ఏ ఒక్కరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందే కేంద్రాలను సందర్శించి తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అన్నది పరిశీలించాలని తహాశీల్దార్లకు సూచించారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ పాల్ రాజ్ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అన్నారు. విద్యార్థులు సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వార్షిక పరీక్షలకు సంబంధించి వారికి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఐఈఓ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పి రాంబాబు, అదనపు ఎసీపీ నాగేశ్వరరావు, డీఐఈఓ ఆశోక్ కుమార్, డిఇఐఇ బాలు నాయక్,ఆర్డిఓలు వేణుమాధవ్,శ్రీనివాసులు,సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్,రమాదేవి,శ్రీనివాస్ రేడ్డి, రాజేంద్రకుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం. ట్రాన్స్కో. ఎస్ఈ పాల్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**ప్రణాళిక బద్ధంగా చదవండి.. ఉత్తమ ఫలితాలు సాధించండి.**

*త్రిపురారం. ప్రభాత వార్త:*

గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యా ర్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ల లో విద్యన భ్య సించే చిన్నారులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి వీ. లీల తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయా విద్యాసంస్థలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదర్శ పాఠశాలలో రాత్రి బస కార్యక్రమంలో భాగంగా ఆమె అక్కడ పరిస్థితులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మార్చి 6 నుండి జరిగే ఇంటర్, 21 నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్ష లలో ఉత్తమ ఫలితాలకు ప్రణాళిక బద్ధంగా చదవాలని, ఎలాంటి మానసికఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు.



ప్రభుత్వ విద్యాలయాలు, వసతిగృహాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ తో పాటు పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశములను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకతరగతులు నిర్వహించి తేలికైన సులభ పద్ధతిలో అర్థమయ్యేలా ప్రశ్నావని రూపొందించి సమాధానాలు రాబట్టేలా చూడాలన్నారు. పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించిపునచ్చరణ తరగతులు నిర్వహించాలన్నారు. రాత్రిపూట దోమల బెడద నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో కు న్ రెడ్డి విజయ కుమారి, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, ప్రిన్సిపాల్ మలికంటి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి తదితరులున్నారు.

# అత్మ రక్షణ కొరకే కరాటే శిక్షణ

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

మనలో అత్మస్థైర్యం పెంపొందించుకోవడంతో పాటు, అడ పిల్లల అత్మరక్షణ కొరకు కరాటే శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శుక్రవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సుమన్షోటోఖాన్ కరాటే అకాడమీ అఫ్ ఇండియా వారి అధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ సర్టిఫికెట్ల కార్యక్రమానికిఅయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా శారీరక, మానసిక ంగాచురుకుదనంతో పాటు దేహదారుఢ్యం పెంపొం దించుకోవచ్చున్నారు. అనంతరం సినిమా హీరో సుమన్తో కలిసి కరాటే నేర్చుకున్న సుమారు 600 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్అర్, హీరో సుమన్ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కేతావత్ శంకర్నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, జిల్లా ప్రధానకార్యదర్శిచిలుకూరి బాలు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, రామకృష్ణ, 25వ ఇంచార్జి గోదాల జానకీరామ్రెడ్డి, ఎంఇఓ బాలునాయక్, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్నాయక్, అకాడమి ఫౌండర్ బూడిద సైదులు, కరాటే మాస్టర్ భాణావత్ రామకృష్ణనాయక్, ధైద శ్రీనివాస్, ఎస్కె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనులు రాణించాలి

**- డీఎస్పి శ్రీధర్రెడ్డి**

*హుజూర్నగర్టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*





గిరిజనులు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో విద్య, ఉపాధి అవకాశాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని కోదాడ డీఎస్పి మామిళ్ల శ్రీధర్రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీసద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా లంబాడీ గిరిజన నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం టౌన్హాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతి, భోగ్ బండారా కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గిరిజనులు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి హక్కులను సాధించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య మంజునాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా ఎదగడంతోపాటు తోటి గిరిజనులకు సహాయ సహకారాలు అందించి జాతి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటి కన్వీనర్ బాణోతు తులసీరాంనాయక్,తేజావత్ సైదులునాయక్,మాజీ జడ్పీటిసి మోతీలాల్ నాయక్,మాజీ ఎంపిపి భూక య్ గోపాల్నాయక్,ఆర్డీవోబి.శ్రీనివాసు లు,తహసిల్దార్ నాగార్జునరెడ్డి,ఎంఈవోలు సైదానాయక్,చ త్రునాయక్,సిఐ చరమందరాజు,ఏడీఈ సక్రునాయక్,ఏడిఏ రవినాయక్, ఎస్ఐజి.ముత య్యా,తన్నీరు మల్లి కార్జున్రావు,అ రుణ్కుమార్దేశ ముఖ్,సంపత్రెడ్డి,బాలాజీనాయక్,నవీన్నాయక్,సైదులునా యక్,భీముడు నాయక్, పార్వతికొండ రాజు నాయక్,ం వినాయక్,నీ మానాయక్,ంామారావునాయక్,కృష్ణనాయక్,బ క్షానాయ క్,నాగునా యక్,భాస్కర్నాయక్,పాండునాయక్,చింటునాయక్ తదితరులు పాల్గొన్నారు.


# అత్మ రక్షణ కొరకే కరాటే శిక్షణ

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*







మనలో అత్మస్థైర్యం పెంపొందించుకోవడంతో పాటు, అడ పిల్లల అత్మరక్షణ కొరకు కరాటే శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శుక్రవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సుమన్షోటోఖాన్ కరాటే అకాడమీ అఫ్ ఇండియా వారి అధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ సర్టిఫికెట్ల కార్యక్రమానికిఅయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా శారీరక, మానసిక ంగాచురుకుదనంతో పాటు దేహదారుఢ్యం పెంపొంది ంచుకోవచ్చున్నారు. అనంతరం సినిమా హీరో సుమన్తో కలిసి కరాటే నేర్చుకున్న సుమారు 600 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్అర్, హీరో సుమన్ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కేతావత్ శంకర్నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, జిల్లా ప్రధానకార్యదర్శిచిలుకూరి బాలు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, రామకృష్ణ, 25వ ఇంచార్జి గోదాల జానకీరామ్రెడ్డి, ఎంఇఓ బాలునాయక్, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్నాయక్, అకాడమి ఫౌండర్ బూడిద సైదులు, కరాటే మాస్టర్ భాణావత్ రామకృష్ణనాయక్, ధైద శ్రీనివాస్, ఎస్కె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలోనే కరాటేను ప్రవేశిపెట్టాలి

**-సినీ హీరో సుమన్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

పాఠశాల స్థాయిలోనే ఆత్మస్థైర్యంతో కూడిన ఆత్మరక్షణకు ఉపయోగపడే కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ను ప్రవేశ పెట్టాలనిప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు.పట్టణంలోని రెడ్డికాలనీలో శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు, ఇంటర్లో మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టాలనితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు విద్యార్థి దశ నుండి మార్షల్ఆర్ట్స్ అవసరమన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా చోటుఖాన్ సంస్థ శిక్షణ ఇస్తుందని, సెల్ఫ్ డిఫెన్స్లో భాగంగా ప్రతి ఒక్కరికి కరాటే ప్రాధాన్యత వివరించాలన్నారు. సమాజంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా కరాటే అవశ్యకతను సమాజానికి తెలియజేయాలన్నారు. కరాటే నేర్చుకొని తాను ఈ స్థాయికి ఎదిగానని, సనిమా హీరోగా తాను పది భాషల్లో వివిధ పాత్రల్లోప్రేక్షకుల మన్ననలు పొందానన్నారు. యువత మాదకద్రవ్యాల గల వినియోగానికిదూరంగాఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, రామకృష్ణ, 25వ ఇంచార్జి గోదాల జానకీరామ్రెడ్డి, ఎంఆఇ బాలునాయక్, షోటో ఖాన్ నిర్వాహకులు బూడిద సైదులు, కరాటే మాస్టర్ భాణావత్ రామకృష్ణనాయక్, దైద శ్రీనివాస్, ఎస్కె రోహిత్, మోహన్నాయక్, దైద శ్రీకాంత్, దైద సంజయ్కుమార్,సురేందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# లారీని డీ కొట్టిన ద్విచక్ర వాహనం

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

లారీ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో ద్విచక్ర వాహనదారుడు లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు మృతిచెందగా చిన్నారికి తీవ్ర గాయాలైన సంఘటన దామరచర్ల మండల కేంద్రం శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. వాడపల్లి ఇంచార్జ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్ పల్లి గ్రామానికి చెందిన ఇరగదిండ్ల నవీన్ (27) తల్లి లక్ష్మీ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కారంపూడిలో మిర్చి ఏరడానికి నవీన్ పెద్దకుమార్తె మూడేండ్ల వయస్సు గల శ్రావ్యను వెంట తీసుకోని మరికొందరు కూలీలతో కలిసి వెళ్లింది. ఈ క్రమంలో శ్రావ్యకు రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. కాగా నవీన్ కారంపుడికి వెళ్లి కుమార్తె శ్రావ్యను ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో దామరచర్ల మండల కేంద్రం శివారులో హైవే పై వేగంగా వెళ్తున్న లారీ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో నవీన్ లారీ వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నవీన్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా శ్రావ్యకు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎదగాలి

**-విద్యావంతుల వేదిక అధ్యక్షులు బెల్లి నాగరాజుయాదవ్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎదగాలని నల్లగొండ యాదవ విద్యావంతుల వేదికఅధ్యక్షులు బెల్లి నాగరాజుయాదవ్ అన్నారు. శుక్రవారం 5వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాలబాలికల చాంపియన్షిప్ 2025కు ఎంపికైన క్రీడాకారులకు బేస్బాల్ కార్యదర్శి శ్వేత, కోశాధికారి చిన్న కృష్ణలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాబేస్బాల్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్యాదవ్ చేతులమీదుగా టీషర్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు పేరు తీసుకరావాలన్నారు. సిద్దిపేట జిల్లాలోగజ్వేల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి చాంపియన్షిప్ క్రీడలకు ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, కోచ్లుమెరుగు శంకర్యాదవ్, గంథమల్ల వెంకటేష్గౌడ్, కె.మంజుల, ఎం.మౌనిక, జి.శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు, కబడ్డీ పోటీలు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉమ్మడి రా ష్ట్ర స్థా యి ఎద్దుల పందెములు, కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. మొత్తం మీద 8 విభాగాలలో, 8 సైజుల్లో ఎద్దుల ప oదేలు జరుగుతుండగా 2 వ విభాగం రెండు పండ్ల సైజు పందేలలో బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామం సూర్యబ్రదర్స్ ఎద్దులు ప్రథమ బహుమతిని సాధించాయి.ఎన్టిఆర్ పల్నాడు జిల్లా విస్సాపాలెం గ్రామానికి ఇట్టా రామాంజనేయులు ఎద్దులు ద్వితీయ బహుమతిని సాధించాయి. 4వ సైజు నాలుగు పండ్ల విభాగంలో గుంటూరు జిల్లా కొల్లుపర గ్రామానికి చెందిన గుడిబండ శ్రీనివాసరెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతిని సాధించాయి. బాపట్ల జిల్లా పంగులం గ్రామానికి చెందిన గొట్టిపాటి రవి కుమార్, చిలుకూరు నాగేశ్వరరావు ఎద్దులు ద్వితీయ బహుమతిని సాధించాయి. 6వ సైజు ఆరు పండ్ల విభాగంలో విజయవాడకు చెందిన వల్లపునేని మోహ న్ రావు, రామినేని రత్తయ్య ఎద్దులు ప్రథమ బహుమతిని సాధించాయి. గుంటూరు జిల్లా తోటపాలెం గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య మధుకృష్ణ ఎద్దులు ద్వితీయ బహుమతిని సాధించాయి. మొత్తంమీద మూడు సైజులు పందెములు పూర్తికాగా ఇంకా 5 విభాగాల్లో 5 సైజుల ఎద్దుల పందెములు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల పాలకవర్గ సభ్యులు,జాతర కమిటీల నిర్వాహకులు,గ్రామ పెద్దలు,భారీ సంఖ్యలో రైతు కుటుంబాలు,ప్రజలు పాల్గొని ఎద్దుల పందెములను తిలకిస్తున్నారు.

# సామాజిక కుల గణ సర్వే నిర్వహణపై సంతృప్తి

**-బిసి కమీషన్ సభ్యులు సురేందర్**



*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,రాజకీయ, కులగణన సర్వే నిర్వహణపై అధికారులు నిర్ణీత కాలంలోనిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం పట్ల రాష్ట్ర బిసి కమిషన్సభ్యులు తిరుమలగిరి సురేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూమొదటి విడత చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు చేపట్టిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని 48 వార్డుల్లో ప్రభుత్వ నిర్దేశిత నమూనాలలో సేకరించిన వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు నివేదికలను పరిశీలించారు. సర్వే నిర్వహణపై ఎలాంటి అపోలు లేకుండా పాల్గొనాలని కోరారు. సర్వే ఆదారంగా భవిష్యత్ కాలంలో జనాభా ప్రతిపాదికన బిసిలకు 42శాతం రిజర్వేషన్లుప్రభుత్వాలు వర్తింప చేయడంలో దోహదపడుతుందన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో నూరుశాతం సర్వే పూర్తి చేయడం అభినందనీయమని, అదే విధంగా అన్నిశాఖల అధికారుల సమన్వయ సహకారంతో మండలంలోని46 గ్రామపంచాయతీల్లో సర్వేను సకాలంలో పూర్తి చేయడం హర్షనీయమన్నారు. సర్వే నివేదికలను త్వరలోప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. అనంతరం ఆయనను అధికారులు, బిసి సంఘాలనాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి ఎస్ఆర్, కమిషనర్ యూసుఫ్అలీ,తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ కుటుంబానికి ఆపద వచ్చినా అండగా ఉంటాం

**-గొంగిడి మహేందర్రెడ్డి**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ఏ కుటుంబానికి ఆపద వచ్చిన అండగా ఉంటామని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. ఇటీవలే యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో మరణించినటువంటి గౌటి సదానందం సతీమణి గౌటి లక్ష్మి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. వారితోపాటు బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్ర వెంకటయ్య, బి ఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పార్టీ సీనియర్ నాయకులు పాండవుల భాస్కర్ ఉన్నారు.

# గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

రబీలో వచ్చే ధాన్యానికి మిల్లర్లు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్నమిల్లర్లందరు కొనుగోలు చేసి రైతులకు బాసటగా నిలవాలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు.మద్దతు ధరకు కొనుగోలు చేయని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు జరగన్వికుండా మిల్లర్లుజాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతా

**-ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బాల్శెట్టి మధుబాబుగౌడ్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల సమస్యలపై అందరి సహకారంతో పోరాడుతానని సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లానూతన అధ్యక్షులు బాల్శెట్టి మధుబాబుగౌడ్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా టీఎన్జీవోస్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చిలక నర్సింహారెడ్డి, ముత్యం సూచనలతోఎన్నికల అధికారి దశరథ సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటి జిల్లా అధ్యక్షులుగా మరోసారి మధుబాబ్గౌడ్ను, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీనాథ్రాజు, ఉపాధ్యక్షులుగా డి.శ్రీనివాస్రావు, కార్యదర్శిగా కె.ఉమా మహేశ్వర్,కోశాధికారిగా ఎం.ప్రవీణ్కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్.జానకిరత్నంలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నట్లుఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు అందరి సహకారంతో సంఘటితంగా పోరాడుతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మురళి, శేఖర్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# రైతు సంక్షేమం సక్రమంగా అమలు చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలు, పండించిన పంటకు గిట్టుబాటు ధర సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం, సిపిఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయలేక రైతులను మోసం చేయడం వల్ల రైతులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న విషయం మర్చిపోవద్దన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులకు మద్దతు ధర, రైతుల రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, రైతు భరోసా విషయంలో ఎంతోమంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన రైతులకు న్యాయం చేసేలా



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లా వుల రమేష్, జడ వెంకన్న, జక్కుల రమేష్, సుందరి పద్మ, జక్కుల శ్రీనివాస్, యల్లావుల ఉమా,చెన్నబోయిన సైదులు, చక్రాల స్టాలిన్, యల్లావుల సురేందర్, కుడి తొట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్‌డే

*నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో శుక్రవారం మండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షతన టైలర్స్ డే ని ఘనంగా నిర్వహించారు, స్థానిక ప్రధాన కూడలి వద్ద మండల ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె చాంద్ పాషా కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ ఓ కు పూలమాలవేసిజెండాఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు ని వినియోగించుకోవాలని ప్రతి ఒక్క టైలర్ కి ప్రభుత్వం టైలర్లకు సబ్సిడీపై రుణాలు అందజేయాలని కోరారు, అనంతరం సీనియర్ టైలర్స్ ని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో టైలర్స్ ఓనర్స్ నాయకులు ఎస్ ఎస్ టైలర్ శ్రీనివాస చారి పిల్లలమర్రి పుల్లారావు ఎస్ కె లతీఫ్ రాజేష్ జోసెఫ్, ఆనంద్ టైలర్స్ ఎస్ కె బషీర్ ఎస్ కే సైదులు రాపోలు శంకర్ ఎస్ కె మైబెల్లి కాల ప్రసాద్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ కార్యదర్శి బత్తిని అంజయ్య ఎర్ర మాద సైదులు లక్ష్మయ్య కీర్తి వెంకటేశ్వర్లు ఎస్ కే బాల సైదా చిట్టి ప్రోలు శీను శ్రీనివాసచారి కొండ బాలకృష్ణ నామని రవి రఫీ మీరా రెబ్బ సత్యనారాయణ గంజి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రగతిలో విజ్ఞానాన్ని పెంపొందించి అబ్బురపరిచిన విజ్ఞాన ప్రదర్శన

*నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లోని ప్రగతివిద్యాలయంలో శుక్రవారం విజ్ఞానాన్ని పెంపొందించి అబ్బురపరిచే విధంగా విజ్ఞాన ప్రదర్శనను ప్రదర్శించారు, విద్యార్థిని విద్యార్థులు సామాన్య గణితానికి సంబంధించిన సుమారు 150 కి పైగా విజ్ఞాన ప్రదర్శనలు రూపొందించి ప్రదర్శించారు, పర్యావరణ పరిరక్షణ టైప్స్ ఆఫ్ మోషన్, భూకంపాలను గుర్తించడం, వరదల నుండి రక్షణ, మానవ శరీరంలో ప్రతి భాగము ఏ విధంగా పనిచేస్తాయి, ప్రకృతి వ్యవసాయం, పట్టణ ప్రాంత వాతావరణం గ్రామీణ వాతావరణం,గ్రామాలలో చేతబడులు మూఢనమ్మకాలు గాలిలో బాబాలు చేపట్టే విన్యాసాలు నమ్మవద్దని ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు, ఈ విజ్ఞాన ప్రదర్శనను నేరేడుచర్ల పాలకీడు మండల విద్యాధికారులు పి



సత్యనారాయణ రెడ్డి ఇంజమూరి కాటయ్య కళాశాల చైర్మన్ కొప్పుల రంగారెడ్డిలుతిలకించి అనంతరం మాట్లాడుతూ ఈ విజ్ఞాన ప్రదర్శన అద్భుతంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తక్కువ ఖర్చుతో చక్కని ప్రదర్శనలు తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం కుట్టు మిషన్ ను కనుగొన్న విలియమ్స్ వే ను స్మరించుకుంటూ గాంధీ పార్క్ వద్ద టైలర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాజీవుల్లా మాట్లాడుతూ కుట్టు మిషన్ కనిపెట్టి లక్షలాది మందికి జీవ నోపాధి చూపిన విలియమ్స్ హోవే గొప్ప తనాన్ని వివరించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 28 న టైలర్స్ డే నిర్వహించుకుని ఆయనను స్మరించుకోవడం జరుగుతుంద న్నారు. అర్హులైన పేద టైలర్ కార్మికులందరికీ ఇండ్లు ఇలా స్థలాలతో పాటు సంక్షేమ పథ కాలు అందింపజేయాలని కోరారు. అంతకుముందు యూనియన్ నాయకులు శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రామారా వు,శ్రీరాములు డేవిడ్ సత్యనా రాయణ, పి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కాటయ్య, జానీ రామకృష్ణ, నర్సింహారావు రాము,అంజి,సాగర కృష్ణ సీతయ్య తదితరులు పాల్గొన్నారు

# వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో టైలర్స్ కు సన్మానం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో శుక్రవారం రాత్రి వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో టైలర్స్ సందర్భంగా టైలర్స్ ను ఘనంగా సన్మానించారు, టైలర్ మండల ఓనర్స్ అధ్యక్షుడు షేక్ చాంద్ బాషా, టైలర్స్ షేక్ బషీర్, సైదులు, షేక్ లతీఫ్, పిల్లలమర్రి అనితలను



శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆరోగ్య శిబిరాల జిల్లా ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, అమ్మకు గౌరవం జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహరావు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి అయిత సుమత్, వనిత క్లబ్ కోశాధికారి గరిణె జ్యోతి, మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజ్ ,వాసవి క్లబ్ సభ్యులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పల కృపాకర్, పోలిశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# కీతవారిగూడెం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

*గరిడేపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*



మండలంలోని కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కీత వారి గూడెం గ్రామం కేంద్రంగా 14 గ్రామపంచాయతీలను కలిపి మండల కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. 14 గ్రామ పంచాయతీల కు సమాన దూరంలో మిర్యాలగూడ కోదాడు ప్రధాన రహదారిపై కీతవారిగూడెం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే మండల కేంద్రముగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై మార్చి ఆరవ తేదీన ఉదయం 10 గంటలకు కీతవారిగూడెం సత్యసాయి కళ్యాణమండపంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అఖిలపక్ష నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి అన్ని గ్రామాలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని తీర్మానంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అఖిలపక్ష సమావేశం అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, తుమ్మల సైదులు, పోలంపల్లి ఆనంద్ బాబు, నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ నాగ సైదులు, బాదే నరసయ్య, బొల్లేపల్లి సైదులు, బొల్లేపల్లి శ్రీను, కొమ్రరాజు నాగయ్య, బండారు సైదులు, బండారు బిక్షం, బండారు అంజయ్య, పిడమర్తి సాయి తదితరులు పాల్గొన్నారు.




# వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో శుక్రవారంవాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు అమావాస్య అన్నదానం చేశారు. సుమారు 500 మంది అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి సేవాసమితి సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు (పివిటి), కందిబండ శ్రీనివాసరావు,గెల్లి లక్ష్మీనరసింహారావు, యీగా శ్రీనివాసరావు, జగిని సురేష్, ఉప్పల కృపాకర్, గజ్జల కోటేశ్వరరావు, ఊటుకూరు నటరాజ్, తడకమళ్ళ పరమేశం,ఓరుగంటి శ్రీనివాస్, పోతుగంటి సత్యనారాయణ,మాశెట్టి మోహన్, కట్టమూరి మధు, దివ్వెల హరికృష్ణ, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, చెరుకు రాము,గెల్లి లక్ష్మీ ప్రసన్న, గరిణె జ్యోతి రాచకొండ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ డే

*నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారంజాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను పాలకీడు ఎస్ఐ లక్ష్మీ నర్సయ్య డిజియం సుధాకర్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రదర్శించిన వాటిలో వాతావరణ కాలుష్యానికి, నీటి కాలుష్యానికి సంబంధించిన నమూనా, మంకీగన్ వాల్కనోస్ ఆకట్టుకున్నాయని విద్యార్థులకు తరగతి గదిలో బోధించిన పాఠ్యాంశాలను చేయుట ద్వారా కృత్యాధార పద్ధతిలో విషయ పరిజ్ఞానం మరింత మెరుగవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థిని విద్యార్థులు సుమారు 100 నుండి 150 వరకు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు,ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఆర్ఐ సుజిత డీన్ విజయకృష్ణ ప్రైమరీ ఇంచార్జి శిరీష ప్రీ ప్రైమరీ ఇంచార్జి శైలజ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని ప్రకటన చేసిన నేటికీ అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోకుండా అడ్డుకుంటుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 13 ఏళ్లుగా ఆర్టీసీలోఉన్న ఖాళీలను భర్తీ చేయడం లేదని దీని మూలంగా ఉద్యోగులపై పనిభారం అధికంగా పడుతుందన్నారు. తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ సభ్యులు మాచర్ల భాస్కర్, ఏకాంబరం, నాయనీ విద్యాసాగర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్లోని విద్యార్థులు వైద్యుల సలహాలు పాటించాలి



*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల ప్రభుత్వ హాస్టల్లు ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి 89 హాస్టల్ ల్లోని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది ప్రభుత్వ హాస్టల్లను సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ వ్యాదులను చికిత్స చేసి వారికి మందులు పంపిణీ చేశారు. పోషక ఆహార లోపము, పిల్లలలో సాదారణంగా కనిపించు నులి పురుగుల వలన వచ్చే వ్యాధులపై ముందు జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ప్రతి రోజు ఉదయం వ్యాయామాలు చేయడం గురించి ప్రతి రోజు తీసుకొనే పోషక ఆహారము గురించి విద్యార్థులకి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమము లో డిప్యూటీ డి.యం. యచ్.ఓ డా. యశోద, ప్రోగ్రాం అధికార్లు, డా. కే. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, వైద్య అధికారులు, లీలిబీశి లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ఫెయిర్



*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

మండలంలోని సరస్వతి విద్యాలయం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకలను శుక్రవారం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య విద్యార్థులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు 80 మంది చిన్నారులు సైన్స్ కు సంబంధించిన విజ్ఞానాత్మక ప్రదర్శనల నమూనాలను ప్రదర్శించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల, బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై ప్రదర్శనలను తిలకించారు. వివిధ ఆవిష్కరణలు చేసి ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు చిన్నారుల నైపుణ్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ విష్ణు మాట్లాడుతూ జీవితంలో భారతదేశ సైన్స్ నోబెల్ పురస్కార గ్రహీత సి వి రామన్ లాంటి గొప్ప స్థాయికి విద్యార్థులు ఎదగాలని అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పతాన్ని సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎడ్యుకేషన్ సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కొమిరిశెట్టి ఐలయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం డ్రగ్స్ సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు,గుట్కాలు ప్రమాదకరమన్నారు. రైతులు బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలను ఎవరికి చెప్పవద్దన్నారు. సైబర్ నేరగల్లు ఆశచూపిస్తే ఎలాంటి వాటికి ఆకర్షితులు కావద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాపిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు



*భువనగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతిం చాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా ఎల్ఆర్ఎస్ పై సీఎస్ మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎస్ 2020 కింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందన్నారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామన్నారు.ఆగష్టు, 26,2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, అడిషనల్ డి సి పి లక్ష్మీనారాయణ, ఆర్ డి ఓ కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ముగిసిన మహాదేవపూర్ జాతర ఉత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*



మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, ఉమా మహేశ్వర ఉత్సవాలు శుక్రవా రం జరిగిన వేణుగోపాలసా ్వమి విమాన రథోత్సవంతో ఉత్సవాలు ముగిసినాయి. తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చి సాయంత్రం చక్రవర్తి సేవతో ఉత్సవాలను పూజారులు శ్రీమన్నారాయణ చార్యులు, శ్రీరామ్ పూర్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, ఈవో రుద్ర వెంకటేశం, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, నాయకులు ఆకుల ప్రభాకర్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు దండెం ప్రభాకర్, కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీ. జీ.జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, ఎస్ శ్రీమన్నారాయణ చార్యులు, ఆలయ అర్చకులు జైశ్రీరామ్ సిబ్బంది భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు వాహనదారులు దరఖాస్తు చేసుకోవాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

:భువనగిరి జిల్లా, షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ కార్యాలయమునకు నెలసరి అద్దె చెల్లింపు ప్రాతిపదికన మంచి కండిషన్ లో ఉండి అతి తక్కువ కిలోమీటర్లు తిరిగి ,ఉన్న టాక్సీ క్రింద రిజిస్టరయి, స్వంత కారు కలిగియున్న ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.కారు నెలకు 2500 కిలోమీటర్ల వరకు తిరగవలసి యుండును.నెలసరి అద్దె రూ,,33,000/లు చెల్లించబడును.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 10032025 సాయంత్రం 5 గం,,ల లోగా పొల్యూషన్ కంట్రోల్ ధృవీకరణ పత్రం ,వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సురెన్సు తో పాటు లైసెన్స్ జీరాక్సు ప్రతులను కార్యనిర్వాహక సంచాలకులు,జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్.,రూమ్ నెం.18, సమీకృత జిల్లా కార్యాలయముల భవనము,రాయగిరి,భువనగిరి జిల్లా,కలెక్టరేట్ కాంప్లెక్స్, 2వ ఫ్లోర్, రూమ్ నెంబర్ 18 నందు అందచేయగలరని నేడు ఒక ప్రకటనలో కోరనైనది.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

*మోత్కూర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. సి వి రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ ఫెర్ నిర్వహించారు. విద్యార్థులు వారి మేధా సమ్పత్తితో తయారు చేసిన పరికరాలు, యంత్రాలు ప్రదర్శించారు. విద్యార్థుల సైన్స్ ఫెర్ అందరిని ఆకట్టుకుంది. సైన్స్ ఫెర్ అనంతరం పాఠశాల అధ్యాపకుల విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు 200 మంది పాల్గొన్నారు. పేరెంట్స్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా మోత్కూర్ ప్రదీప్ శర్మ, వైస్ చైర్మన్ గా అండెం మోనిక, కోశాధికారిగా ఎల్. ఉష, డైరెక్టర్ లుగా టి.కిషోర్, బికా, ఏ సబిత, మ, జె.బాలరాజు, ్ల. నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి. రవీందర్ రెడ్డి, కరస్పాండెంట్ బి. కవిత, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వసీమ, రవి, సాగరిక, సైదులు, అహ్మద్ పాషా, నవీన్, సంపూర్ణ, లక్ష్మీ, పూజ, స్వాతి, నీల, లావణ్య, సంతోష, అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి యోగా పోటీలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి యోగా పోటీలు మార్చి 2 న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యోగ గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో యోగ పోటీల గురించి సాధకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి జిల్లా స్థాయి యోగ పోటీలు నిర్వహిస్తున్నందున యోగా సాధకులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఆసక్తి గలవారు సంప్రదించాలని తెలిపారు. యోగ పోటీల్లో ఎనిమిది సంవత్సరముల నుండి 60 సంవత్సరాల పైబడిన మహిళలు పురుషులు పాల్గొనవచ్చు అని తెలిపారు. 8 సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకు ఒక గ్రూపు, 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు, 20 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వరకు, 30 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల వరకు, 40 సంవత్సరాల నుండి 49 సంవత్సరాల వరకు, 50 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు, ఆపై 60 సంవత్సరాల పైబడిన వారికి గ్రూప్ ల వారీగా యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని "ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి రవి, సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ బి రామకృష్ణ, బ్రాహ్మణ కళ్యాణ మండపం అధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు విచ్చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగ సాధకులు భాస్కరాచారి, సంత్ నిరంకార సంస్థ అధ్యక్షురాలు కడారి సరళ, వి లింగయ్య, గోరంట్ల శ్రీనివాస్, , కట్ట. మమత ,సుధాకర్, సిహెచ్ సుజాత, కే శ్రీదేవి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ కు సన్మానం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, వారి బంధువులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలోఅన్నప్రసాద వితరణ చేశారు. టైలర్స్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కు మల్ల కృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశానుసారం టైలర్స్ ను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ మిరియాల సుధాకర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, కార్యదర్శి ఓరుగంటి సంతోష్, కోశాధికారి మా శెట్టి నరేష్ టైలర్స్ కీర్తి వెంకటేశ్వర్లు,భువనగిరి చంద్రకళ, చిన్నగాని అంజమ్మ, రామాంజనేయులు, సంపత్ విజయ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)




మార్చి 5వ తారీఖు నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలు 2025 సంవత్సరం కి సంబంధించి బోర్డు నిబంధనల మేరకు సజావుగా ఎలాంటి అవకతవకలకు, అక్రమాలకు తావు లేకుండా పకడిబందీగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ చకిలం హేమ చందర్,సూర్యాపేట జిల్లా డిఐఇఓ భాను నాయకులు అన్నారు. డిప్యూటీ సెక్రటరీ హేమ్చందర్ మాట్లాడుతూ ఎలాంటి పేపర్ లీకేజీ లాంటివి జరిగిన, ప్రశ్న పత్రాలు జారీ చేయడంలో పొరపాట్లు జరిగితే బోర్డు నిబంధన మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భయంతో కాకుండా జాగ్రత్తగా, సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. డి ఐ ఈ ఓ బానునాయక్ మాట్లాడుతూ మార్చ్ 5వ తారీఖు నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు గాను సూర్యాపేట జిల్లా మొత్తంలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 12 ప్రభుత్వ పరీక్ష కేంద్రాలున్నాయి, 20 ప్రైవేటు కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16,948 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. వీరిలో జనరల్ మొదటి సంవత్సరం 6688 మంది, జనరల్ సెకండియర్ 6666 మంది, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ 1952, ఒకేషనల్ సెకండియర్ 1642 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల పకడ్బందీ నిర్వాణ కోసం రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను,రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 32 మంది చీఫ్ సూపరిండెంట్స్,32 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను తోపాటు 850 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. బోర్డు నిబంధనల మేరకు తొమ్మిది గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షకు అనుమతించబడదన్నారు. ఇది గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయము ఎనిమిది గంటల వరకే పిల్లలను పరీక్ష కేంద్రాల వద్దకు పంపించే విధంగా జాగ్రత్తపడాలని సూచించారు. పరీక్షలలో నిమగ్నమయ్యే అధికారులు, సిబ్బంది అందరూ తమ వంతు బాధ్యతగా ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా బోర్డు నిబంధనలు మేరకు పనిచేయాలన్నారు. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. డిఇసి సభ్యులు జానపాటి కృష్ణయ్య,గుడిపాటి లక్ష్మయ్యలు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సూర్యాపేట పట్టణంలో 13 పరీక్షా కేంద్రాలు,కోదాడ పట్టణంలో 8, హుజూర్నగర్లో 2, తుంగతుర్తిలో 2, నెమ్మికల్లో 1, మట్టంపల్లిలో 1, నడిగూడెంలో 2, తిరుమలగిరిలో 2, నేరేడుచర్ల లో 1 మొత్తం 32 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయి అన్నారు. సి ఎస్ డి వో లు వేలు విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఎలాంటి పొరపాట్లు జరిగిన పూర్తి బాధ్యత సంబంధిత అధికారులు వహించాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ బల్క్ అధికారి విజయ నాయక్ సుర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రటరీని ఘనంగా సన్మానించారు. డి ఐ ఈవో భాను నాయక్ డిఈసి సభ్యులు కృష్ణయ్య లక్ష్మయ్య యాదయ్య ప్రసాదు సైదులు జానీ పాషా శ్రీనివాస్ రెడ్డి నిరంజన్ రెడ్డి నివాస్ వెంకటేశ్వర్లు శ్రీనివాసులు నవీను కృష్ణ నరేందర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 1 శనివారం నుండి 3 సోమవారం వరకు త్రయాహ్నిక దీక్షగా జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయం నూతన రంగుల పాటు, విద్యుత్ అలంకరణలతో విరజిల్లుతుంది.వేద పండితులు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మార్చి 1న ఉదయం 11 గంటలకు కలశస్థాపన, గణపతి పూజ, స్వస్తివాచనం, గోపూజ పంచగవ్యప్రాసన, దీపారాధన, రక్షాబంధనం, దీక్ష కంకణ, వస్త్రధారణ వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట, వాస్తు హోమం, నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు మంటప ఆవాహన దేవతల పూజలు మూలమంత్ర జప హోమం తో పాటు జీవద్వజముకు జలాధివాసం నిర్వహించనున్నారు. మార్చి 2 ఆదివారం ఉదయం ప్రాతంకాలిక పూజలతో పాటు సాయంత్రం 6 గంటలకు జీవద్వజముకు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాస కార్యక్రమములు నిర్వహించనున్నారు. మార్చి 3 సోమవారం ఉదయం 10 గంటలకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కరకమలములచే జీవద్వజ యంత్ర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించనున్నారు. ప్రతిష్ట సందర్భంగా జీవద్వజ యంత్ర స్థాపన, బింబస్థాపన, కళాన్యాసం, కళహోమం దృష్టి దేను దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహదాశిర్వచనములు, తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జీవద్వజ పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులు తమ ఇంటి ఆడపడుచులను ఆహ్వానించి నూతన వస్త్రములతో పండుగ వాతావరణంలో ఈ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు.

## టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



టైలర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని పెన్షన్లు అందజేయాలని జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దూలం నగేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట వల్లభాపురం స్టేజ్ దగ్గర గండూరి గార్డెన్స్ లో జరిగిన టైలర్స్ డే సమావేశానికి కొత్త బస్టాండ్ దగ్గర నుండి ర్యాలీగా ఏర్పడి టైలర్స్ అందరూ 300 మంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దూలం నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి కంటి చూపు తగ్గిన వారికి పెన్షన్లు, నిరుపేద టైలర్లకు ఇండ్లు కావాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పేద టైలర్స్ కి ఆర్థిక సహాయం చేశారు. టైలర్స్ సభ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండపల్లి పాండురం గాచారి, గట్ల సిద్ధప్ప, తెంబరేణి వీరేశ్,,ప్రధాన కార్యదర్శి కర్నేఉపేందర్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పున్నం రమేష్ మేరెడ్డి, సత్యనారాయణ, మహిళా టైలర్స్ అధ్యక్షురాలు భువనగిరి చంద్రకళ, మేడిగ శ్రీనివాస్, చెకిలం రవి, ప్రసాద్, కత్తుల రవి,తెంబరేణి కృష్ణ , అంతటి రమేష్ గౌడ్, బిల్ల కేశవులు, నూతి అంజయ్య, కీర్తి వెంకటేశ్వర్లు జెల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భూతల దీవి ప్రదర్శన..

నూతనకల్.. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



..మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రయోగాత్మక పాంవాలను స్వయంగా తయారు చేసి వాటి వివరణను,ప్రాముఖ్యతను తెలియజేశారు.జంతు ప్రపంచ ప్రదర్శన,జంతు వర్గీకరణ, మొక్కల పెరుగుదల లాభాలు, న్యూట్రన్ ఫార్ములాస్,ఆహారం ఔషధం,ఆహార ఔషధాల ప్రదర్శన, ఫ్లెమింగ్ హ్యాండ్,చంద్రయాన్3, పర్యావరణం పరిరక్షణ,కాలుష్యం నివారణ,వివిధ రకాల సైన్స్ సూత్రాల సంబంధిత పాఠవాల ప్రదర్శనతో పాటు భారతదేశ వివిధ రాష్ట్రాల సాంప్రదాయ దుస్తుల ప్రదర్శనను ప్రదర్శించారు.ఈ ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.అదియేగాక విద్యార్థులు అత్యంత అద్భుతంగా నిర్మించిన భూతల దీవి ప్రదర్శన అందరిని అలరించగా అది తయారు చేసిన విద్యార్థులను పాఠశాలకు విచ్చేసిన అతిథులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నా, సాంకేతిక పరంగా ప్రగతిని సాధించాలన్నా సైన్స్ అవసరం చాలా ఉందని అన్నారు. విద్యార్థులకు సైన్స్ పై అభిరుచిని, అభివృద్ధిని పెంపొందించడం కొరకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మహమ్మద్ మథిన్, దగ్గుల యశ్వంత్, రమేష్,సౌమ్య, రాజేశ్వరి,ప్రియాంక,నవ్య,మోనిక, సునీత,ప్రియాంక,హేమలత, పావని,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

చందుర్తి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చందుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కే, వేదవారి అన్నారు, చందుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలం లోని పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తామన్నారు, ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అనుపురం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవాజ



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ క్విజ్ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు సైన్స్ మీద పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి విట్టల్ మాట్లాడుతూ సైన్స్ అనేది మన నిత్యజీవితంలో రోజు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని, సైన్స్ వల్లనే మనం ఇంత ప్రగతి సాధించామని, విద్యార్థులు సైన్స్ టెంపర్ తో ఆలోచించి నూతన ఆవిష్కరణ లు చేయాలని ఉద్బోధించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ దేవేందర్, కామెనిరవీందర్, ఆర్ కవిత, బి రమేష్, మానవాడ శంకర్, ఏఎన్ రమేష్ ,కే రజిత, ఏం లక్ష్మీనారాయణ, నికిత , విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన పార్కును ఆస్వాదిస్తున్న భక్తులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



వేములవాడ: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు ఏర్పాటుచేసిన నూతన పార్కులో భక్తులు పట్టణవాసులు పార్కును ఆస్వాదిస్తున్నారు రాజన్న దర్శనం చేసుకొని నేరు గా పార్క్ లోకి వచ్చి పార్కును ఆస్వాదిస్తున్నారు సుందరమైన పార్కును ఏర్పాటు చేసినందుకు వేములవాడ మున్సిపల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు భక్తులు, పట్టణ వాసులు తెలియజేస్తున్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

చందుర్తి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్, నర్సింగాపూర్, బండపల్లి సనుగుల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సీ, రామరాజు జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ ప్రధానోపాధ్యాయులు సునీతరాణి, జితేందర్, ముఖేష్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలోని సైన్స్ రంగంలో మొదటి నోబుల్ ప్రైజ్ పొందిన ఘనత సివి రామన్ కు దక్కిందన్నారు, సముద్రపు నీళ్ల నీలిరంగులో కనబడడానికి గల కారణాన్ని అన్వేషించి రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతి పరిక్షేపణం చెందడం వల్ల నీలిరంగుగా కనిపిస్తుందని తక్కువ ఖర్చుతో 200/రూపాయల పరికరాల తోటి ప్రయోగం ద్వారా నిరూపించడం జరిగిందన్నారు, సామాన్య జనానికి సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి ప్రజల కోసం సైన్స్! ప్రగతి కోసం సైన్స్!! స్వావలంబన కోసం సైన్స్!!! అనే నినాదంతో పనిచేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అని అన్నారు, సైంటిస్టు రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతి పరిక్షేపం చెందుతున్న అని నోబెల్ ప్రైజ్ పొందిన సివి రామన్ ప్రయోగం విజయవంతమైన రోజుగా నేషనల్ సైన్స్ డే జరుపుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, ఎడ్ల కృష్ణ చైతన్య, సుస్మిత, వీరగోని చైతన్య గౌడ్, బాల్ రెడ్డి,, జాకీర్ మహేష్,భూపతి,ఈగ శ్రీనివాస్, అనిత కవిత, కట్టుపల్లి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ పై అవగాహ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



మార్చి 5వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎన్ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్ట పడి చదువుకొని విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కష్ట పడి చదువుకొని విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదిగాలనిప్రధానోపాధ్యాయుడు అంచ శివకుమార్ రెడ్డి అన్నారు. కొనరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్లోజాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంతో సైన్స్ ఎంతో ముడిపడుందని అన్నారు. ప్రతి రోజూ మన జీవితంలో సైన్స్ యొక్క ఉపయోగాలను అధ్యయనం చేస్తూ సైన్స్ అభివృద్ధికి మరింత తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేములవాడ లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ సింగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని టైలర్స్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టైలర్స్ వారికీ ఈ మధ్య కాలంలో రెడీమేడ్ దుస్తుల వలన చాలామంది వృత్తిని కొనసాగించ లేకపో తున్నారని అలాగే పలు షాపింగ్ మాల్స్ యజమాన్యం కూడా కొందరితోని కుమ్మక్కై టైలరింగ్ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే వేములవాడలో టైలర్స్ కుట్టుకునే వారు చాలా బీదవారుగా ఉన్నారని వారికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, ఈ కా ్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేష్, క్యాషర్ ఖాజా నహీముద్దీన్ (పాషా ) ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షురాలు గుడుసెల ఆశ, సంయుక్త కార్యదర్శి అన్నె సంగీత, సహాయ కార్యదర్శి నాగుల సురేష్, ప్రచార కార్యదర్శి శ్రీపతి సతీష్, కార్యవర్గ సభ్యులు గణేష్, మోహన్, భాగ్యశ్రీ, మధుమిత , లహరి, వేముల వజ్రమ్మ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తొలి ప్రసవం కోసం వెళ్ళిన గర్భిణీ మృతి

కొనరావుపేట ప్రభాత వా ర్త:

తొలి ప్రసవం కోసం వెళ్లిన ఓ గర్భిణీ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వంకాయల పద్మ నాగయ్య కూతురు సోనిని 10 నెలల క్రితం కొనరావుపేట మండలంలోని పల్లి మక్తా గ్రామానికి చెందిన సిద్దవేణి బాబుతో 10 నెలల క్రితం వివాహం చేశారు. కాగా సోని తొమ్మిది నెలల గర్భవతి కావడంతో ప్రసవం నొప్పులు రావడంతో బుధవారం రోజున వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. ఆరోజు వైద్యులు అందుబాటులో లేరని తెలియడంతో అదే రోజు తిరిగి తల్లిగారి గ్రామమైన కొండపూర్ కు వచ్చారు. గురువారం ప్రసవం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి పల్లి మక్త ఆశ వర్కర్ కనకలక్ష్మిని తీసుకొని వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షిస్తున్న సమయంలో ఫిట్స్ రావడంతో కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి తల్లి బిడ్డ ఆరోగ్యం విషమంగా ఉందని హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడ పరీక్షించిన వైద్యులు కడుపులోనే పాప చనిపోయిందని తల్లిని బతికించే ప్రయత్నం చేస్తామని చెప్పి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన తర్వాత తల్లి కూడా మృతి చెందడంతో పల్లిమక్త గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి తొలి కాన్పులో తల్లి బిడ్డ మృతి చెందడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు పూర్తి వివరాలు పోస్టుమార్టం తర్వాత తెలుస్తాయని వైద్యులు చెబుతున్నారు.

## ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

త్రిపురారం.ప్రభాతవార్త:




ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని లీడిశి(గ్) జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్ తో కలిసి తహసిల్దార్ గాజుల ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేద ల పక్షాన పోరాడేందుకు ప్రయత్నించిన హామీల అమలు కై పార్టీ పోరాడుతున్నారు. వాటి అమలుతో పాటు విద్యా, వైద్య, మహిళా, యువజన సంక్షేమ రంగాలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని, జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. రామన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా సామాజిక వర్గాల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ భృతి తో పాటు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న ఫ్రీ రియంబర్స్మెంట్ బకాయిలను త క్షణ మే విడుదలచే సి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అ న్యాయం పై అఖిలపక్ష పార్టీల బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిరణ్, వినయ్, ఇమ్మానియేల్, ప్రశాంత్ తదితరున్నారు.

## పది లక్షల బీమా

మిర్యాలగూడ. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రూ. 550లకే పది లక్షల ప్రమాద బీమా అందుబాటులో ఉన్నట్లు మిర్యాల గూడ తపాలశాఖ సూపరింటెండెంట్ వడ్లవ యాడి ్ల పేర్కొన్నారు. శుక్ర వారం మిర్యాలగూడలో పాలసీ శిబిరం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. తపాలాశాఖ రిలయన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న సంవత్స రం బీమా పథకం పొందినవారికి పది లక్షల ప్రమాద బీమా తో పాటు అనారోగ్యానికి గురైతే లక్ష రూపాయల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చన్నారు. పాలసీ దారుల సౌకర్యం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, జ్యోతి హాస్పిటల్, శిరీష హాస్పిటల్ వారితో టై అప్ అయినట్లు తెలిపారు. అన్నీ గ్రామీణ పోస్ట్ ఆఫీసులలో పాలసీలు చేసుకోవచ్చని ప్రజలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్ ఇండెంట్ రాజానర్సు గౌడ్, పోస్ట్ మాస్టర్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్ డ్రైవర్ సైదులు మరణం బాధాకరం

**ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య**

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ సీనియర్ డ్రైవర్ యల్లావుల సైదులు మృతి బాధాకరం అని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య అన్నారు. గోపాలపురం గ్రామానికి చెందిన ఐఎన్‌టియుసి అనుబంధ యూనియన్ సీనియర్ డ్రైవర్ యల్లావుల సైదులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పార్థీవదేహానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు . సైదులు మృతి బాధాకరమని కుటుంబానికి అండగా ఉంటాం అని అన్నారు. పరామర్శించిన వారిలో పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ప్రధానకార్యదర్శి మేకపోతుల వీరబాబుగౌడ్,సోమగాని బాలక్రిష్ణ,కారింగుల అంజి,ముత్యాల వీరయ్య,గణేష్,సైదులు,తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు నాడు విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ

మద్దిరాల /ఫిబ్రవరి 28: ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ జన్మదిన సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న 70 మంది విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ సభ్యులు పులిగిల్ల లింగన్న, ప్రిన్సిపల్ తేజశ్రీ, మూడ్ మోహన్ నాయక్, రాజు, మరికంటి అశోక్, టీచర్లు సరిత,సహేరా, రాజేశ్వరి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

తిరుమలగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా: తిరుమలగిరి ఎక్స్ రోడ్ లో విలియం హోలే జయంతి సందర్భంగా మేరా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేరా సంఘం మండల అధ్యక్షుడు గూడూరు వెంకన్న మాట్లాడుతూ మేరా సంఘం వారికి ఉచిత కరెంటు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని డబల్ బెడ్రూం ఇండ్లను ఇవ్వాలని మేరా సంఘం పక్షమున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రామగిరి సోమేశ్ తిరుమలగిరి మండల గౌరవాధ్యక్షులు రామగిరి ఉపేందర్ ప్రధాన కార్యదర్శి వాడపల్లి వెంకటేశ్వర్లు కీర్తి సీతారాములు కొండ సోమయ్య గూడూరు కృష్ణ మాడిశెట్టి అశోక్ సంఘ విజయ్ వెన్ను శ్రీనివాసులు గూడూరు కార్తీక్ కొత్తకొండ సుమన్ గూడూరు వెంకటేష్ గూడూరు సోమన్న తదితరులు పాల్గొన్నారు

## మండల పంచాయితీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల పంచాయతీ అధికారి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది నూతన అధ్యక్షులుగా అధ్యక్షులు నలబోలు నాగలక్ష్మి ఉపాధ్యక్షులు పందిరి మధుకర్ జ సెక్రెటరీ పి కిరణ్ ట్రెజరర్ దార సరిత మీడియా కనీ ్వనర్ మహమ్మద్ ఇర్ఫాన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన ు ్నకోవడం జరిగింది

## టైలర్లకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

టైలర్స్‌డే సందర్భంగా పట్టణంలోని పలువురు టైలర్స్‌ను వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో శు క్రవారం గాంధీపార్ ్క వద్ద పూలమాలలు,శాలువాలతో సత ్కరించి అభినందనలు తెలిపారు. అలాగే పెళ్లిరోజు జరుపుకుంటున్న తిపిరిశెట్టి ప్రభాకర్ ఉమాదేవి దంపతులను అభినందించి కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ ్యక్ష, కార్యదర్శులు కరాలపాటి పాపారావు,వీరవెల్లి కొండలు,వాసవి వనితాలెజెండ్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి ఝా న్సీ రాణి,ప్రవల్లిక,టైలర్స్ యూనియన్ నాయకులు బాజీఉల ్లా,శ్రీనివాస్,శ్రీరాములు,రామారావు,జానీ,నర్సింహారావు,సాగర కృష్ణ,ఎ ద్మ,వరలక్ష్మి,స్రవంతి,నాగేశ్వరరావురాంనరే ష్,సతీష్,మహేష్,పొలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలి

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య శుక్రవారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 6వ మహాసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు పరచాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.స్వామినాథన్ కమిటీ సూచన మేరకు అన్ని రకాల పంటలకు,ఆయా ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని అన్నారు. రెండు మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు కొందరికి మాత్రమే రైతు భరోసా డబ్బులు పడ్డాయని,మరికొందరు రైతులకు రైతు భరోసా పడలేదన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులకు సూచనలిచి వారికి కూడా రైతు భరోసా వచ్చేలా చూడాలని,షరతులు లేకుండా రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ కావాలని అన్నారు. రైతులకు పంటల బీమాను కల్పించాలినీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. బునాదిగాని కాలువ పనులు వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, మండల కార్యదర్శి మరుపాక వెంకటేష్, రైతు సంఘం నాయకులు సోలిపురం లింగారెడ్డి , కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, బత్తిని లింగయ్య, మారుపాక యాదయ్య, కసరబోయిన సత్తయ్య, మారుపాక అంజయ్య, పంజాల ఆంజనేయులు, తాళ్లపల్లి నరసయ్య, భూతరాశి యాదగిరి , అంబోజు రాములు, బొక్క దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మోతె.. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



..సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , నోడల్ అధికారి బి.ఎల్.యన్ చారి అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వం, ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై గ్రీన్ ట్రస్ట్ క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోమ సురేష్, ఎలిపెద్ది సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామిరెడ్డి ,రాజేశ్వరి ,రహేళ కుమారి కృష్ణయ్య ,సుధీర్, మురళి, కోటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు రామచంద్రయ్య ,సంపత్ విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

మోతె...ఫిబ్రవరి 28 ప్రభాత వార్త.

. మండలము లోని రావిపహాడ్, మామిల్లగూడెం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ట్రాన్స్ కో ఏఈ శాంతి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. రావి పహాడ్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మామిళ్లగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 12 గంటల నుంచి 4 గంటల వరకు, విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

# చౌటుప్పల్‌లో జిల్లా కలెక్టర్ హన్మంతరావు సుడిగాలి పర్యటన

## 16,20 వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్న కలెక్టర్

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ హన మ్మంతరావు సుడిగాలి పర్యటన సాగించారు. ఉదయం తెల్లవారు జాము సమయంలోనే పట్టణంలోని బంగారిగడ్డ ప్రాంతంలోని 16, 20వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, రేషన్ కార్డులు, డ్రైనేజి, ఇందిరమ్మ పథకం, గృహ జ్యోతి తదితర పథకాలు, తాగునీటి సరఫరాపై కాలనీ వాసుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. వారానికి ఒక్క రోజు మాత్రమే నీటి సరఫరా జరుగుతుందని, తెలుపడంతో ఆయన స్పందించారు. నీటి ఎద్దడి సమస్య ఏర్పడి బోరు బావులన్నీ ఒట్టిపోయాయని, మిషన్ భగీరథ నీటిని బోరు బావుల ద్వారా వచ్చే నీటిని రెండు కలిపి నల్లాల ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తున్నామన్నామని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వేసవి వస్తున్న సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకునేందుకు తన పర్యటన ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వంద పడకల ఆస ్పత్రిని ఆయన సందరి ్శంచారు. వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. సాధారణ ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండటాన్ని ఆయన గుర్తించి వైద్యుల పనితీరు పట్ల మండిపడ్డారు. ఆస్పత్రిలో వైద్యుల పనితీరు మార్చుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. వారంలో రెండు రోజులు మాత్రమే



సిజేరియన్ ఆపరేషన్లు చేయడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించి ఇక నుంచి పద్ధతి మార్చుకుని పనితీరును మెరుగుపర్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. ఆస్పత్రి వద్ద ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసి సిబ ్బంది పనితీరుపై ప్రతి సోమవారం రివ్యూ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, డిసిఎస్ఓ కీసర వనజాత, డిఇఓ సత్యనారాయణ, తహశీల్దార్ హరిక్రిష్ణ, ట్రాన్స్‌కో ఎఈ సతీష్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఎసిఎస్ఓ రోజారాణి, డిటి బాలమణి, వైద్యులు డా॥అలివేలు, కాటం రాజు, మున్సిపల్ సిబ్బంది, రేషన్ డీలర్లు వెన్‌రెడ్డి సురేష్‌కుమార్, వెన్‌రెడ్డి అంబిక, ఆర్‌పిలు, ఆశా వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పట్టణ వాసులు పెద్దగోని రమేష్‌గౌడ్, చింతల సాయిలు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ పార్వతుల పెద్ద రధోత్సవం, గ్రామోత్సవం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్స వ, బ్రహో ్మత్స వముల తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శివపార్వతుల పెద్ద రధోత్స వం, గ్రామోత్స వం కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీవిఘ్నేశ్వర అర్చనలు, పుణ్యాహవచనం, శివ పం చాక్షర జపములు, మంత్రపుష్ప పఠనములు, సోమకుంభ అర్చనలు, ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, నమక చమక వేద ఇతిహాస పారాయణములు, రు ద్రహవన పూజలు, నిత్య పూర్ణాహుతి, పార్వతి పరమేశ్వరుల ఆరాధనలు, హారతులు, రధాంగపూజ, రధాంగహోమం, బలిహరణ, శివపార్వతులకు అనేక రకాల పుష్పమాలలతో అలంకరణ, మేళతాళములతో, భజన కోలాటములతో గ్రామంలోని పురవీధుల్లో శివపార్వతుల పెద్ద రధము ఊరేగింపు, గ్రామోత్స వ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో దేవాదాయశాఖ సహాయ కమీషనర్ భాస్కర్, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గోపిరెడ్డి వీరారెడ్డి, పోశం నర్సిరెడ్డి, తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ, ఎస్ఐ పరమేష్, ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ఒరుగంటి నర్సింహారావు, గుగులో తుపద్మ, గణే ష ప ద్మ సైదేశ్వరం ావు, చాగం రెడ్డి పద్మగోవిందరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఇరిగెల రామ కృష్ణారెడ్డితోపాటు ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ముగిసిన మహాశివరాత్రి మహోత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం)లో ఈ నెల 23వ తేదీన ప్రారంభమైన మహాశివరాత్రి మహోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శుక్రవారం శివాలయంలో ఉదయం నిత్యహవనములు, శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణము, పంచసూక్త పఠనములు, మూలమంత్ర



జపములు, వివిధ పారాయణములు పారాయణీకులు గావించారు. అనంతరం మహాపూర్ణాహుతి, త్రిశూల తీర్ధ కార్యక్రమాలు, అదేవిధంగా సాయంకాలం స్తోత్ర, వేద, నమక, చమక పారాయణములు, మంత్రపుష్ప పఠనములు, సోమకుంభార్చనలు, మూలమంత్ర పారాయణులు, యధావిదిగా జరిగాయి. ఈ క్రతువులు యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణీకులు, పురోహితులు, అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతుల ఏకాంతశృంగార డోలోత్స వ వేడుక విశ్వశాంత్యర్థమం నిర్వహించి ఉత్స వాలను పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగ గోపూజ



*హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రము లో గోపూజ ను శుక్రవారం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారి ప్రాతఃకాలపూజ, నిత్య అర్చనల అనంతరం గోవును అలంకరించి గోపూజ మహోత్స వం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాఅమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం శ్రీగోదా వేణుగోపాల భజన భక్తబృందం వారిచే నిర్వహించిన భజనకార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈపూజల్లో దాతలు చొంటీ పద్మశ్రీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు శ్రీ వేణుగోపాలస్వామి దర్శనానంతరం, తీర్ధప్రసాదాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, యరగాని వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, సంతోష్‌కుమార్, యల మంచమ ్మ, అనసూ ర్యమ్మ, పద ్మ, సక్కుబాయవ ్మ, సావిత్రమ్మ, లలిత, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు నూతన వేతన ఒప్పందం అమలు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



హమాలీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా నూతన వేతన ఒప్పందం అమలుచేసి వేతనాలు పెంచాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం హమాలీ కార్మికుల గేట్ మీటింగ్ నిర్వహించి వారు మాట్లాడుతూ రైస్ మిల్ యాజమాన్యాలు ప్రతి రెండు సంవత్స రాల కొకసారి నూతన వేతన ఒప్ప ందాలు అమలు చేయాల్సి ఉండగా మూడు సార్లు నోటీస్‌లు ఇచ్చినా స్పందన లేకుండా పోయిందన్నారు. వెంటనే గతంలో చేసుకున్న ఒప్ప ందం ప్రకారం నూతనవేతనాలు ఇచ్చి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్‌కెవి నియోజకవర్గఅధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, ఐఎన్‌టియుసి నియో జకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, నాయకులు చలిగంటి జానయ్య, చలువాది సైదులు, చింతక ాయల పర్వతాలు, ఇంటి తిరప ్యయ్య, చొప్పెరఎర్రయ్య, వీరబాబు, అంజిరెడ్డి, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# సహకార రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## - పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం సహకార సంఘం కార్యాలయంలో పాడి పరిశ్రమ కింద మంజూరైన రూ.5 లక్షల గేదెల కొనుగోలు రుణం చెక్కును మోదాల ప్రసా ద్‌కు అందజేసి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా తకు ్కవ వడ్డీతో రైతులు రుణాలు పొంది లబ్ది పొందాలని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతుల కు ఎరువులు అన్ని వేళలా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కంచర్ల మధుసూదన్‌రెడ్డి, సభ్యులు దేవరం మల్లీశ్వరి, దుగ్గి బ్రహ్మం, రాయల వెంకటేశ్వర్లు, ఇందిరాల లక్ష్మిపాపయ్య, మీసాల శ్యాంసుందర్, భూక్య లచ్చీరాంనాయక్,, సెక్రటరీ పులిచింతల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

